17 వసంతాల
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 10 మే 2024 | పేజీలు 11

# అక్రమ మద్యం, నగదు పంపిణీపై పూర్తి నిఘా పెట్టండి

- సాధారణ పరిశీలకులు షాధిక్ ఆలం
- మే 13 న పోలింగ్ నిర్వహణకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కండి
- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్



అధికారులకు దిశ నిర్దేశం చేస్తున్న ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పోలింగ్ తేది దగ్గర పడుతోందని, ఈ నేపథ్యంలో అక్రమ మద్యం, నగదు పంపిణీపై మరింత కట్టుదిట్టంగా నిఘా వ్యవస్థ పని చేయాలని చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు కుప్పం సాధారణ పరిశీలకులు షాధిక్ ఆలం పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో చిత్తూరు,పూతలపట్టు పలమనేరు,కుప్పం సాధారణ పరిశీలకులు షాదిక్ ఆలం,పోలీస్ అబ్జర్వర్ అరవింద సాల్వే వ్యయ పరిశీలకులు రోహన్ ఠాగూర్ లతో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ ఏడు నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు షాదిక్ ఆలం మాట్లాడుతూ పోలింగ్ రోజు దగ్గర పడు

మిగతా 4లో

## రాజకీయ ఓ నామాలు ఎరుగని "కోనేటి"



- ఆయన కుమారుడు ఆగడాలకు హద్దు పద్దు లేకుండా పోవడంతో
- గత వైసీపీలో, నేడు టిడిపి పార్టీలోనే ఆయనకి ప్రత్యర్థులు అధికం
- 2024 ఎన్నికల్లో ఆదిమూలం ఓటమి తప్పదంటున్న ఓటర్లు ప్రజలు
- వైయస్సార్సీపీలో జగన్ బొమ్మతో గెలిచిన వ్యక్తి
- సత్యవేడు నియోజకవర్గ ప్రజలకు ఓటర్లకు ఆయన చేసింది జీరో... ఆయన సంపాదించింది రూ. కోట్లు
- జగన్ ఆయనకు సీటు ఇచ్చేందుకు నిరాకరించడంతో అప్పటికే టిడిపితో కుమ్మకై టిడిపిలో చేరిక
- సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో
- ఇవే కోనేటికి చివరి ఎన్నికలు అంటున్న సత్యవేడు నియోజకవర్గ ఓటర్లు ప్రజలు

**అమరావతి మేజర్‌న్యూస్:** రాజకీయ అనుభవం లేని "కోనేటి'. వైఎస్ఆర్సిపి ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బొమ్మపై సత్యవేడు ఎమ్మెల్యేగా గెలిచాడు. ఎమ్మెల్యేగా గెలిచాడే తప్ప ఆ నియోజకవర్గ ప్రజలకు చేసింది జీరో. కానీ ఆయనసంపాదించింది మాత్రం రూ. కోట్లల్లో. గెలిచిన తర్వాత నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించిన పాపాన పోలేదు. అసలు ఆ నియోజకవర్గ అభివృద్ధిని గురించి పట్టించుకోలేదు. కోనేటి ఎమ్మెల్యేగా గెలిచినాడు తప్ప ఆ నియోజకవర్గంలో హవా అంతా ఆయన కుమారుడిదే. ఆ నియోజకవర్గంలో గత వైసీపీలో నేడు టిడిపిలో కోనేటికి ప్రత్యర్థులు ఎక్కువయ్యారని చెప్పవచ్చు. దీంతో సాక్షాత్ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి 2024 లో ఆయనకు సత్యవేడు నుంచి వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున పార్టీ టికెట్ ఇచ్చేందుకు సుముఖత చూపలేదు. ఇది తెలుసుకున్న కొనేటి టిడిపి నేతలతో కుమ్మక్కై మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు

మిగతా 5లో




**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గం.. ఓ వైపు ఆధ్యాత్మికతకు, మరోవైపు వ్యవసాయానికి, మరో రంగంలో రాచరిక పాలనకు పెట్టింది పేరు. విజయనగర రాజులు చంద్రగిరి కేంద్రంగా పాలన నిర్వహించి రత్నాలను రాశులుగా పోసిన అమ్మిన చరిత్ర ఈ గడ్డం సొంతం. విస్తారంగా విస్తరించి వున్న శేషాచలం అడవులు , తలకోన జలపాతం ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటాయి. రాజకీయాల విషయానికి వస్తే.. హేమాహేమీలను దేశానికి అందించిన ఘనత చంద్రగిరిది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక కాలం సీఎంగా, ప్రతిపక్షనేతగా సేవలందించిన చంద్రబాబు నాయుడు స్వగ్రామం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోనే వుంది. పారిశ్రామిక, రాజకీయ రంగాల్లో ప్రత్యేకత చాటుకున్న గల్లా కుటుంబం కూడా చంద్రగిరి నుంచే కార్యకలాపాలు సాగించింది. వైసీపీ నేత

- కొన్ని సంవత్సరాల తర్వాత టిడిపి జెండా ఎగురవేయాలని ప్రయత్నిస్తున్న నాని
- పోటా పోటీగా ఎన్నికల ప్రచారం చేస్తున్న టిడిపి, వైసిపి
- టిడిపిలోకి భారీ వలసలు వస్తున్న వైకాపా నాయకులు
- గెలుస్తామని ధీమాలో ఉన్న మోహిత్ రెడ్డి
- మారుతున్న సమీకరణాలు

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరిని కేంద్రంగా చేసుకుని రాజకీయాలు చేస్తున్నారు. 2014, 2019లలో ఆయన వరుస విజయాలు సాధించారు. చెవిరెడ్డికి బదులు ఆయన కుమారుడు మోహిత్ రెడ్డికి జగన్ టికెట్ కేటాయించారు. చెవిరెడ్డి కుటుంబానికి చెక్ పెట్టాలని చంద్రబాబు వ్యూహాలు రచిస్తున్నారు. టీడీపీ అభ్యర్థిగా పులివర్తి నానికి టికెట్ కేటాయించారు.

చంద్రగిరి నియోజకవర్గ ఏర్పాటు... 1952లో ఏర్పడిన చంద్రగిరి నియోజకవర్గంలో చంద్రగిరి, పాకాల, రామచంద్రాపురం, చిన్నగొట్టిగలు, యర్రావారిపల్లె, కొంకచెన్నయ్యగుంట మండలాలున్నాయి. 2009లో నియోజకవర్గాల పునర్విభజన సమయంలో పుత్తూరు నియోజకవర్గం నుంచి రామచంద్రాపురం మండలం, పీలేరు సెగ్మెంట్‌లోని యర్రావారిపాళ్యం, చిన్నగొట్టిగలు,

మిగతా 5లో

## కిలివేటికి... కిక్కు తగ్గిందా...?

- అందితే జుట్టు అందకుంటే కాళ్ల ఆయన నైజం
- మామను వెన్నుపోటు పొడిచి రాజకీయంలోకి వచ్చిన మహా ఘనుడు
- ఇసుక దందా, గంజాయి కేసులు ఆయన చుట్టూ తిరుగుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు
- ఆయన వికృత శాష్టలతో దూరమైన రెడ్డి సామాజిక వర్గం
- కొత్త అభ్యర్థిని ప్రకటించే క్షణంలో ఓ రెడ్డి సాయంతో సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో సూళ్లూరుపేట వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి అవకాశం
- 2024 ఆయనకు చివరి ఎన్నికలు అంటున్న నియోజకవర్గ ఓటర్లు ప్రజలు
- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ వైపు మొగ్గు చూపుతున్నట్లు నియోజకవర్గ ఓటర్లు ప్రజలు నుంచి వినిపిస్తున్న సమాచారం



**అమరావతి మేజర్‌న్యూస్:** ఆయనకు రాజకీయం అంటే తెలియదు. పదిమందిని ఆదరించేవాడు కాదు. పదిమంది ఆయన్ని ఛీఛీ అని చిదరించుకునేవాళ్లు తప్ప ఆదరించేవాళ్లు సూళ్లూరుపేట నియోజక వర్గంలో ఎవరూ లేరు. ఆయన ఎవరో కాదు సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా పనిచేసిన తన మామ పసల పెంచలయ్య దగ్గర గుంట నక్కలా ఉండేవాడు. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైకాపా కొత్త పార్టీని స్థాపించారు. ఆ సమయంలో 2014లో సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయన మామ పసల పెంచలయ్యను ప్రకటించనున్న నేపథ్యంలో సూళ్లూరుపేట లోని రెడ్ల దగ్గరకు వెళ్లి తనకు ఎలాగైనా 2014లో వైయస్సార్ సిపి తరఫున సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా

మిగతా 5లో

## తిరుపతిలో జనసేన జెండా ఎగరడం ఖాయం

- చిరంజీవి అభిమానులు తిరుపతి సీటును పవన్‌కు గిఫ్ట్ ఇవ్వాలి
- ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో జనసేన జెండా ఎగురవేయడంలో చిరంజీవి అభిమానుల పాత్ర కీలకమని తెలుగుదేశం...బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అన్నారు. చిరంజీవి గెలిచిన తిరుపతిలో పవన్ కళ్యాణ్ ప్రతినిధిగా పోటీచేస్తున్న తనను గెలిపించాలని ఆయన కోరారు. గురువారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో మెగా అభిమానుల ఆత్మీయ సమావేశం అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి అభిమానులు తిరుపతిలో తనను గెలిపించి పవన్ కళ్యాణ్‌కు గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. మెగా కుటుంభంతో తన అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. ఐదేళ్ళుగా భూమున కుటుంబం తిరుపతి ప్రజలను అన్ని విధాల దోచుకుందని విమర్శించారు. తిరుపతిలో భూమన కుటుంభం అరాచకానికి ముగింపు పలికేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. దొంగ ఓట్లను అడ్డుకోవడంలో చిరంజీవి అభిమానులు ముందుండాలని కోరారు. రవణం స్వామి నాయుడు మాట్లాడుతూ చిరంజీవి గెలిచిన స్థానంలో పవన్ కళ్యాణ్ ప్రతినిధిగా పోటీ చేస్తున్న ఆరణి శ్రీనివాసులను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి చిరంజీవి అభిమానిపైనా ఉందన్నారు. ఆరణి ప్రజారాజ్యంలో గెలిచి ఓడారని, ఈ ఎన్నికల్లో ఆ పొరబాటు జరగకుండా చిరంజీవి అభిమా ను లందురూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ దౌర్జన్యం తో తన కొడుకు ను గెలిపించుకునేందుకు భూమన కరుణా కర్ రెడ్డి చూస్తున్నాడన్నారు. మెగాస్టార్ అభిమానులు పోలింగ్ వరకు అప్రమత్తంగా ఉండి వైఎస్సార్ కుయుక్తులను అడ్డుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు పులుగోరు మురళీ కృష్ణారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, ఏఎం రత్నం, చిత్తూరు జిల్లా చిరంజీవి ఫ్యాన్ అసోషియేషన్ అధ్యక్షులు పూల ప్రభాకర్, పగడాల మురళీ, బిజేపీ నాయకులు పొనగంటి భాస్కర్, జనసేన లీగల్ సెల్ అధ్యక్షురాలు శిరీష, సుభాషిణి, మట్టపల్లి మునిరాజు, కిరణ్ రాయల్, రాజారెడ్డి, బండ్ల లక్ష్మీపతిరాయల్ పాల్గొన్నారు.

**Format C-1**

**(for candidate to publish in Newspapers ,TV)**

**Declaration about criminal cases:**

(As per the judgment dated 25th September, 2018, of Honorable Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors.Vs. Union of India & Anr)

Name and address of candidate : Challa Ramachandra Reddy S/O Late C Prabhakara Reddy, # 2-3 Garnimitta vari palli, H/O Bommaiah gari palli, Rompicherla Mandal, Chottoot Dt. Andhrapradesh Pin: 517192

Name of political party : **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **ASSEMBLY ELECTION OF STATE OF ANDHRA PRADESH**

*Name of Constituency : **165 - Punganur Assembly Constituency**

I, **Challa Ramachandra Reddy** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of the Court | Case No. and Dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | In the court of the additional civil judge, cum judicial magistrate of first class junior Division, Punganur | FIR NO : 72/ 2022 Punganur Urban PS Dt: 28/02/2022 | Under investigating | U/S 341, 143, 269,270,290, IPC R/W 34 IPC. |
| 2. | In the court of the additional civil judge, cum judicial magistrate of first class junior Division, Punganur | FIR NO : 270/2023 Punganur Urban PS Dt: 4/08/2023 | Under investigating | U/S 143,148,120B, 353, 332, 307, R/W 149. Of IPC. |
| 3. | In the court of the additional civil judge, cum judicial magistrate of first-class junior Division, Punganur | FIR NO: 271/2023 Punganur Urban PS Dt: 4/08/2023 | Under investigating | U/S 109,427,147,148, 120b,353,332,307,436, r/w 149 IPC,3,4 PDPPA |
| 4. | In the court of the additional civil judge , cum judicial magistrate of first class junior Division, Punganur | FIR NO: 272/2023 Punganur Urban PS Dt: 4/08/2023 | Under investigating | U/S 109,147,148,120b,353, 332, 324,427,307,436, r/w 149 IPC,3,4 PDPPA |
| 5. | In the court of the additional civil judge, cum judicial magistrate of first-class junior Division, Punganur | FIR NO: 273/2023 Punganur Urban PS Dt: 4/08/2023 | Under investigating | U/S 109,147, 148, 353,332, 324 ,307, 120b r/w 149 IPC |
| 6. | In the court of the additional civil judge , cum judicial magistrate of first class junior Division, Punganur | FIR NO: 274/2023 Punganur Urban PS Dt: 4/08/2023 | Under investigating | U/S147,148, 353,332,324,307, 120 b, 109 r/w 149 IPC |
| 7. | In the court of the additional civil judge , cum judicial magistrate of first class junior Division, Punganur | FIR NO: 278/2023 Punganur Urban PS Dt: 7/08/2023 | Under investigating | U/S147,148, 353,332,324, 307,120b, 109 r/w 149 IPC |
| 8. | In the court of the additional civil judge , cum judicial magistrate of first class junior Division, Punganur | FIR NO: 279/2023 Punganur Urban PS Dt: 7/08/2023 | Pending For filing Charge sheet | U/S147,148, 353,332,324,307, 120b ,109 r/w 149 IPC |
| 9. | In the court of the additional civil judge , cum judicial magistrate of first class junior Division, Punganur | FIR NO: 8/2022 Chowdepalli PS Dt: 18/01/2022 | Pending For Trail | U/S 341, 188, 269,270, IPC and sec 3 of ED act R/W 34 IPC |
| 10. | In the court of the additional civil judge, cum judicial magistrate of first-class junior Division, Punganur | FIR NO: 89/2022 Somala PS Dt: 15/05/2023 CC No. 655/2023 | Pending For Trail | U/S 143,341, 506, R/W 149 IPC |
| 11. | In the court of the principle civil judge, cum judicial magistrate of first class | FIR NO: 365/2020 Rompicherla PS Dt: 12/12/2020 | Action Drop under MC No 61/20 dt:14/12/2020 | U/S 151 CRPC Action dropped |
| 12. | In the court of the principle civil judge junior division, Cum judicial magistrate of first class | FIR NO: 26/2022 Kalluru PS Dt: 05/04/2022 CC No. 201/2022 | Under investigation | U/S 341, 353, 143,147,148, R/W 149 IPC. |
| 13. | In the court of the principle civil judge, cum judicial magistrate of first class | FIR NO: 18/2021 Rompicherla PS Dt: 28/01/2021 | Under investigation | U/S 353,506, R/W 34 IPC. |
| 14. | In the court of the principle civil judge, cum judicial magistrate of first class | FIR NO: 368/2021 Rompicherla PS Dt: 17/09/2021 | Pending for trail (Examination of accused) | U/S 143, 188, 341,269,270, 290 R/W 149 IPC. And Section 3 of ED Act. |
| 15. | Additional civil judge junior division cum judicial magistrate of first class | FIR NO: 310/2020 Mudivedu PS Dt: 11/12/2020 | Under investigation | U/S 151 CRPC |
| 16. | In the court of the principle civil judge junior division cum Judicial magistrate of first class. | FIR NO: 14/2021 Molakala Cheruvu PS Dt: 6/02/2021 CC No: 212/2022 | Under investigation | U/S 34(1), r/w 34(a),11(2), 42 of A.P Excise (Amendment) Act 2020. |
| 17. | KPHB Colony PS cyberabad District II AJCJ CUM X 1 X Metropolitan magistrate Kukat pally at Miyapur Cyberabad | FIR NO: 186/2015 Kukatpally PS Dt: 26/02/2015 CC No: 4823/2019 | Coming for examination of the accused. | U/S 406, 420,506 of IPC 156 (3) CRPC |

(తరువాయి భాగం 3లో...)

| | | | | |
|---|---|---|---|---|
| 18. | KPHB Colony PS Cyberabad District II AJCJ CUM X 1 X Metropolitan magis-trate Kukat pally at Miyapur Cyberabad | Cr No: 644/2017 Kukatpally PS Dt: 18/05/2017 CC No: 1877/2017 | Coming for exami-nation of accused | U/S 417,420, of IPC |
| 19. | In the court of the principle civil judge, cum judicial magistrate of first class | FIR NO : 34/2024 Rompicherl a PS Dt: 08/04/2024 CC No: | Under investigation | U/S 188, 171 - (F) IPC |

(B) Details about cases of conviction for criminal offences:

| Sl. No. | Name of the Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |
| | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the Case of election to Council of election to Legislative Council by MLAs, Mention the election concerned in place of name of constituency.

**Sd/- Challa Ramachandra Reddy**
**Candidate for Telugu Desam party, 165 - Punganur**

# ప్రజా ప్రభుత్వం కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేయండి

**- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** టీడీపీ, జనసేన, బిజెపి చంద్రగిరి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పులివర్తి నాని విజయం కోసం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి సమక్షంలో గురువారం పలు వురు పెరుమాళ్ళపల్లి పంచాయతీ లక్ష్మీచెరువు గ్రామం నుండి బాలు, దుర్గ, సాయ్‌కుమార్, గణేష్, మనీ, తిరుమల, బాలాజీ, రాజా, అజిత్, లోకేష్, సుబ్రమణ్యం, శంకర, శివ, యుగంధర్, సతీష్ వైకాపా యువ కులు తెలుగు దేశం పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారు ముందుగా దివాకర్ రెడ్డినీ ఘనంగా సన్మానం చేశారు. అనంతరం దివాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ చంద్రగిరి నియోజక వర్గంలో వైసీపీ పూర్తిగా ఖాళీ అయిపోయిందని, మొత్తం టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటు న్నారని, ప్రధాని మంత్రిగా నరేంద్ర మోడీ, ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు,చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నానిని ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ టిడిపి మండలాధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, పెరుమా ళ్ళపల్లి ఎంపీటీసీ వై సోమశేఖర్ రెడ్డి, కత్తి సుధా, పెరుమాళ్ళపల్లి పంచాయతీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో పలువురు చేరిక

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని తెలుగుదేశం పార్టీలోకి ముచ్చేవోలు గ్రామం నుంచి 20 మంది వైసిపి కార్యకర్తలు టీడీపీలో చేరడం జరిగింది. వారికి శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ -జనసేన -బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.



## శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో నందమూరి రామకృష్ణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దివంగత మాజీ ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకు న్నారు. స్థానిక శ్రీకాళహస్తి ఎంజీఎం హెూటల్ గ్రాండ్‌లో బస చేశారు. ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లి కార్జున్ నాయుడు మర్యాద పూర్వ కంగా కలిసి రుద్రాక్ష మాలని బహూ కరించారు. ఈ సందర్భంగా నంద మూరి రామకృష్ణ మాట్లాడుతూ 24-5-2018లో 6 సంవత్సరాల క్రితం ఎంజిఎం హాస్పిటల్‌కి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. శ్రీకాళహస్తిలో ఎంజిఎం సంస్థలు అందిస్తున్న సేవలను. విద్యాదానం, వైద్య దానం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు నిత్యం అందుబాటులో తగిన సేవలు, సౌకర్యాలు అందిస్తున్నందుకు ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడును ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్య సేవలను అందిస్తున్నందుకు ఎంజీఎం హాస్పిటల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.



నందమూరి రామకృష్ణతో
గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు

# టీడీపీలోనే కాపులకు న్యాయం



మాట్లాడుతున్న సరిత నాగరాజు రాయల్,
బండ్ల లక్ష్మీపతి రాయల్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత టిడిపి ప్రభుత్వ హాయంలోనే కాపు కార్పొరేషన్ ద్వారా కాపులకు న్యాయం జరిగిందని చిత్తూరు జిల్లా కాపునాడు సంఘం అధ్యక్షులు సరిత నాగరాజు రాయల్ స్పష్టం చేశారు. గురువారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండ్ల లక్ష్మీపతి రాయల్ తో కలసి ఆయన మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వం హాయంలో రాష్ట్రవ్యాప్తంగా కాపు కార్పొరేషన్ ద్వారా 4300 కోట్ల రూపాయల రైతులు పొందామన్నారు. కాపు భవనాలను నిర్మించుకున్నామన్నారు. తిరుపతిలో కాపు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని ఆ నిధులతోనే నిర్మాణ పునాదులు వేశామన్నారు. కానీ డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ స్థానిక ఎమ్మెల్యే నిధులతోనే కాపు భవన నిర్మాణ ప్రాంగణాన్ని అభివృద్ధి చేశామని చెప్పడాన్ని ఖండిస్తున్నామన్నారు. ముద్రగడ పద్మనాభం ఓ ప్యాకేజీ నాయకుడని, తుని ఘటనను ఆయన వ్యక్తిగత అభివృద్ధికి వాడుకున్నాడని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో గుట్టా నాగరాజు రాయల్, మురళి, విజయ్, సాయిప్రసాద్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## కూటమితోనే అభివృద్ధి సాధ్యం



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఎన్డీఏ
కూటమి నాయకులు ముని రామయ్య

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జగన్ ప్రభుత్వం హయాంలో దోపిడీలు, భూ కబ్జాలు దాడులు జరిగాయని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు తిరుపతి మరింత అభివృద్ధికి సాధ్యమ వుతుందని, ప్రజలందరూ ఎన్డీఏ బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ లను గెలిపించాలని తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ డైరెక్టర్ ముని రామయ్య కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 17 వార్డు పరిధిలో ఎమ్మెల్యే అభ్యర్థి వరుస నెంబర్ 3 గ్లాస్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కోర్సు నెంబర్ 4కు ఓటు వేసి గెలిపించాలని 158, 159, 160, బూత్‌ల్లో గోపాల్ రాజ్ కాలనీ, దాసరి మఠం కరపత్రాలు పంచుతూ ఇంటి ఇంటికి విస్తృత ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని వైసిపిని సాగనంపాలని ప్రజలను కోరారు. రానున్న ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ సూపర్‌సిక్స్ మేనిఫెస్టో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చిన్నబ్బా, జయచంద్ర, నీలిమ, సింధుజ, సంపత్, ముని, మల్లీశ్వరి, మహేంద్ర, తులసి, మౌని, జనసేన అభ్యర్థి బాలాజీ పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడును గెలిపించు కోవాలని, అదేవిధంగా గూడూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే స్థానికుడు అందరికి అందుబాటులో వ్యక్తి కార్యసాధకుడు కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్‌ను, అదేవిధంగా తిరుపతి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావును భారీ మెజార్టీతో గెలిపించాలని టిడిపి నాయకులు గూటూరు దయాసాగర్ పేర్కొన్నారు. గూడూరు నియోజకవర్గం చెన్నూరు పట్టణంలో టిడిపి, జనసేన బిజెపి, నాయకులు ఆధ్వర్యంలో కోటమీ అభ్యర్థుల గెలుపుకు మద్దతుగా భారీ రోడ్ షో నిర్వహించారు. బిజెపి నాయకులు శంకరయ్య మాట్లాడుతూ కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న సునీల్ కుమార్, వరప్రసాద్ రావు లకు చెన్నూరు పట్టణంలో భారీ ప్రజా దరణ ఉందని, అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారాన్నారు. టిడిపి నాయకులు మల్లారపు కోటి మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన కొనసాగుతుందని ఆ పాలనకు చరమగీతం పాడి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ రోడ్ షో ప్రచారంలో నాయకులు రావుల కేదార్ నాథ్ గౌడ్, గూటూరు శశి కుమార్,మనోహర్, బిజెపి టిడిపి జనసేన శ్రేణులు పాల్గొన్నారు.



# అక్కినపల్లిని తరిమి కొట్టే రోజులు తొందరలో ఉంది

**రజిక సంఘం నేత రవి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** రోజుకొక పార్టీ మరి తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తి అక్కినపల్లి లక్ష్మయ్యను ఏపీ ప్రధానంగా తిరు పతి జిల్లా రజక జాతి బిడ్డలు తరిమి తరిమి కొట్టే సమయం తొందరలో ఉందని మాజీ సీఎం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమాని భూమన కరుణాకర్ రెడ్డి శిష్యుడు రజిక సంఘం నేత బొమ్మగుంట రవి చెప్పారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. అక్కినపల్లి లక్ష్మయ్య రోజుకు ఒక పార్టీలు మారుతూ కందు వాలు వేసుకుంటూ రాజకీయ లబ్ధి పొందుతున్నాడని తెలిపారు. రజక జాతిని అక్కినపల్లి భ్రష్ట పట్టిస్తున్నాడని బాధపడ్డారు. టిడిపికి అధి కారం పోయిందని 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీలోకి చేరి ఐదేళ్లు కోట్ల రూపాయలు సంపాదించుకున్నాడని చెప్పారు. ప్రస్తుతం వైఎస్ఆర్సిపి ఎనుండి కూటమిలోకి వెళ్లడం దారుణం అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ అఖండ మెజార్టీతో గెలుపొంది మరోసారి ఏపీ సీఎం కానున్నారని తెలిపారు. దీనిలో భాగంగా భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ రెడ్డి తిరుపతి నియోజకవర్గ ప్రజల మన్ననలను పొంది గెలుపు దిశగా పయనించబోతున్నారని స్పష్టం చేశారు. తిరిగి మరోసారి వైఎస్ఆర్సిపి పార్టీలోకి వస్తే అక్కినపల్లి లక్ష్మయ్య ను రజక జాతి బిడ్డలు తెలంగాణ రాష్ట్రానికి అతన్ని తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. ఇకనైనా పార్టీలు మారడం అక్కినపల్లి మానుకోవాలని బొమ్మగుంట రవి హితవు పలికారు.

# పేదల పక్షపాతి జగన్‌కు మద్దతివ్వండి

**- వంచన, కుట్రలకు బ్రాండ్ చంద్రబాబు**
**- వైయస్సార్సీపీ గూడూరు అభ్యర్థి మేరీగ మురళీధర్**

**కోట, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన అందజేశారని గూడూరు నియోజకవర్గ వైయస్సార్సీపి అభ్యర్థి మేరీగా మురళీధర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఉత్తమ నెల్లూరు, జరుగుమల్లి, కొత్తపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ నాయకులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, ఉలస కస్తూరయ్య యాదవ్, నేదురు మల్లి హరిచంద్ర రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఉత్తమ నెల్లూరు గ్రామంలో దువ్వూరు శ్రీని వాసుల రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది యువకులుకు మేరిగ మురళీధర్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వా నించారు. జరుగుమల్లి గ్రామంలో ఉలస కస్తూరయ్య యాదవ్ ఆధ్వర్యంలో తప్పెట్లతో, మేల తాళాలతో, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. కొత్తపాలెం గ్రామంలో తిరుపతి జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ నేదురుమల్లి హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మేరీగ మురళీధర్ మాట్లాడుతూ సీఎం



జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్య క్రమాలు పేదలకు కొండంత అండగా నిలిచాయన్నా రు. జగనన్న పాలనలో కుల మత వర్గ పార్టీలకతీతంగా మేలు జరిగిందని మరింత మేలు జరగాలంటే జగన్మో హన్ రెడ్డికి మీ చల్లని ఆశీస్సులు అందించాలన్నారు. జగనన్నకు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక అసూయ, ద్వేషంతో ప్రతిపక్ష పార్టీలు జగన్మోహన్ రెడ్డిని దుర్భాషలాడుతున్నారన్నారు. జగన్మో హన్ రెడ్డిని మరొక్కసారి ముఖ్యమంత్రిని చేసుకోవా లంటే మీరందరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గూడూరు నియోజకవర్గ వైయస్సార్సీపీ అభ్యర్థి మేరీగా మురళీధర్ ను తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దెల గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంత రం కొత్తపాలెంలో యువనాయకులు హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో బీసీ నాయకులు మస్తానయ్య, రాంబాబు మరి కొందరు యువకులు పార్టీలో చేరారు. హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ సాక్షిగా గ్రామంలోని ప్రజల కు అండగా ఉంటానని ఏ కష్టం వచ్చినా మీ వెన్నంటే ఉండి మీ సమస్యలు తీర్చి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమ ంలో వైసిపి నాయకులు దువ్వూరు శ్రీనివాసరెడ్డి, తిరుపతి పార్లమెంట్ యూత్ జనరల్ సెక్రెటరీ నేదురు మల్లి హరిచంద్రారెడ్డి, నేతురు మల్లి భరత్ కుమార్ రెడ్డి, నేదురు మల్లి హరిప్రసాద్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శంకర్ రెడ్డి, శానంపూడి గోపాల్ రెడ్డి, సర్పంచ్ బందెల ప్రసన్న, పెనుపోలు శ్యాంప్రసాద్ రెడ్డి, బుర్ర ఏడుకొండలు, వలస కస్తూరయ్య యాదవ్, అమరావతి రమణయ్య, బుజ్జయ్య వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమల యువతకు ఉపాధి కల్పిస్తాం

**చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి హామీ**
**- ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమలలో స్థానిక యువ తకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలుగుదేశం, బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు దృష్టికి చిరువ్యాపారుల సమస్యలు తీసుకెళ్ళి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. తిరుమల చిరు వ్యాపారుల ఆత్మీయ సమావేం గురు వారం ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅథిదిగా ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హాజరైయ్యారు. చిరు వ్యాపారులు సంఘం ప్రతి నిధులు మాట్లాడతూ తమకు గుర్తింపు కార్డులు ఇప్పించాలని కోరారు. స్థానికులందరికి హాకర్ లైసెన్స్‌లు ఇప్పించాలని వారు కోరారు. అనుమతులు లేకుండా వ్యాపారాలు చేసే వారిని నియంత్రించాలని వాళ్ళు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భ ంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుమల పవిత్రత ను కాపాడేందుకు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు స్పష్ట మైన హామి ప్రజాగళం సభలో ప్రకటించారని గుర్తుచేశారు. చిరు వ్యాపారుల సమస్యలను పవన్ కళ్యాణ్, చంద్రబాబుల దృష్టికి తీసుకెళ్ళి చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడు తూ ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. ఎన్డీఏ కూటమి ఏర్పా టు కాగానే చిరు వ్యాపారుల సమస్యలన్నిటిని పరిష్కరి స్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకు లు పులుగోరు మురళీకృష్ణారెడ్డి, సింగంశెట్టి సుబ్బ రామయ్య, బాలకృష్ణారెడ్డి తిరుమల వ్యాపార దారులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి వలసల వెల్లువ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక 29వ డివిజన్‌లో 100 మంది వైసిపి కార్యకర్తలు వైసిపి పార్టీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు గురువారం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. తమ ప్రాంతంలో మరుగు నీటి కాలువ బ్రిడ్జ్ ఏర్పాటుకు నోచుకోలే దని గురజాల జగన్మోహన్ కు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం లోకి రాగానే బ్రిడ్జిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. తాము వైసీపీని నమ్ముకున్నామని వైసిపి పాలనలో తమకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని వెల్లడించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని గురజాల ధీమా వ్యక్తం చేశారు. చిత్తూరు నియోజక వర్గంలో తనను అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించడం తోపాటు ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాదరావుకి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చిత్తూరు నియోజకవర్గంలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పించడంతోపాటు అభివృద్ధిని పరుగులు తీస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వైవి రాజేశ్వరి, టిడిపి నేతలు టి నరేష్, వినోద్, సుధాకర్ నాయుడు ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం, నగదు పంపిణీపై పూర్తి నిఘా పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

తున్నందున అక్రమ మద్యం, నగదు పంపిణీపై నిఘాను పెంచాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని,పోలింగ్ రోజున ఏజెంట్ సమక్షంలో మాక్ పోల్ ను నిర్వహించా లన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన ఘట్టం మే 13న పోలింగ్ నిర్వహణ అని పోలింగ్ ప్రక్రియలో ఎటువంటి లోటు పాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహి ంచేందుకు అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. స్వేచ్ఛ గా,శాంతియుత వాతావరణం లో పోలింగ్ నిర్వహణకు తగు ముందస్తు ప్రణాళికతో పోలీస్ అధికారు లతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు.పోలింగ్ సిబ్బంది అందరికీ గుర్తింపు కార్డులను మంజూరు చేయాలన్నారు. రిసెప్షన్ కౌంటర్ నందు చెక్ లిస్ట్ మేరకు పోలింగ్ కు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేయాలని తెలిపారు బిఎల్ఓ లకు ఈనెల 11న వెబ్ కెమెరాలు నిర్వహణపై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. నియోజక వర్గాలకు కేటాయింపబడ్డ ఈవీఎం టెక్నీషియన్లు అందరిని అందుబాటులో ఉంచుకొని ఈవీఎంల నిర్వహణలో సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనట్లయితే వెంటనే స్పందించా లన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటరు సమాచార కేంద్రంను ఏర్పాటు చేయా లన్నారు. ఈనెల 12న నియోజకవర్గం పరిధిలో రిసెప్షన్ కేంద్రంలో అవసరమైన కౌంటర్ల నిర్వహణకు కేటాయించి సిబ్బందికి తగు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈనెల 12 న పోలింగ్ విధుల నిమిత్తం వచ్చే సిబ్బందికి అవసరమైన భోజనం ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలన్నారు.పోలింగ్ రోజున కూడా నియోజకవర్గ స్థాయిలో గల కంట్రోల్ రూమ్ ద్వారా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని సమీక్షించాలన్నారు. పోలీస్ పరిశీలకులు అరవింద సాల్వే మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు పోలీస్ అధికారులు అప్రమత ంగా ఉండాలన్నారు. వ్యయ పరిశీలకులు రోహన్ ఠాగూర్ మాట్లాడుతూ బార్డర్ చెక్ పోస్టలలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు మరింత బాధ్యతగా విధులు నిర్వర్తించాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ 172 రిటర్నింగ్ అధికారి అసెంబ్లీ నియోజక వర్గం పి.శ్రీనివాసులు, పలమనేరు,కుప్పం, జిడి నెల్లూరు, పూతల పట్టు, నగరి,పుంగనూరు ఆర్‌ఓలు మనోజ్ రెడ్డి, శ్రీనివాసులు,వెంకట శివ, చిన్నయ్య, వెంకటరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చంద్రగిరి తలరాతలు మారుస్తా

**- కుటుంబ పాలన ఉండదు - ప్రజా పాలన సాగిస్తా**
**- ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రజలను, యువతను మోసం చేశారు**
**- నాకు ఒక్కసారి అవకాశం కల్పించండి.. ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి నాని**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో గంజాయి అమ్మకాలను నిరోధి స్తాం, రౌడీయిజం లేకుండా చేస్తాను. భూ అక్రమణలను లేకుండా చేస్తా.. కుటుంబ పాలన లేకుండా చూస్తాను.. యువత మహిళలు ఆర్థికంగా అభివృద్ధి కలిగే విధంగా అనేక పరిశ్రమలను నియోజకవర్గం చేస్తానని ఎన్‌డిఏ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తెలిపారు. తిరుపతి రూరల్ మండలంలోని ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత మేనిఫెస్టోను ప్రెస్ మీట్ లో ఆవిష్కరించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి కార్యక్రమాలను వీడియో ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హామీలు ఒకటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఒక మాటలో చెప్పాలంటే చంద్రగిరిలో అభివృద్ధి శూన్యమన్నారు. ఒక ఉద్యోగ కల్పన లేదని ఒక పరిశ్రమ కూడా లేదన్నారు. తిరుపతి రూల్ మండలంలో రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్స్ కు అవకాశం ఉందన్నారు. లైఫ్ సైన్సెస్ క్లస్టర్ ఆర్‌అండ్‌డి ఏర్పాటు చేస్తామని తెలిపారు. చంద్రగిరి మండలంలో మినీ ఐటి పార్క్ ప్రార్ధించాలని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చాలామంది యువకులు చదివి ఖాళీగా ఉండే పరిస్థితి ఉందని వారికి సహాయపడి వారి కుటుంబ పరిస్థితి బాగుపడాలంటే ఐటీ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. పాకాల మండలంలో కుప్పం తరహాలో గార్మెంట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళ సాధికారత, మహిళల ఆర్ధిక పరిపుష్టి కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. రామచంద్రపురం మండలంలో వైద్య రంగానికి అనుగుణంగా తయారు చేయబడె వైద్యానికి అనుగుణమైన పరికరాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. చిన్నగొట్టిగల్లు మండలం మామిడి రైతులకు పల్ప్ ప్రాసెసింగ్ చేసి ఆదుకునే విధంగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి రైతులకు పెద్ద వేస్తామని చెప్పారు. నూతన టెక్నాలజీని వాడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఎర్ర వారి పాలెం మండలం సహజ వనరులకు దగ్గరగా ఉండటంతో తిరుచానూరు తిరుపతి తర్వాత తలకోన జలపాతాలు వీటన్నిటిని కలుపుతూ ఒక టూరిజం చేయాలని ఒక ప్రణాళిక ఉందని దీని రూపొందిస్తామని పులివర్తి నాని వివరించారు. ఇవే కాకుండా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి యువతను మహిళలను రైతులను ఆదుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సరంలోపు అన్ని కార్యక్రమాలను పూర్తి చేస్తామని తెలియజేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తరహాలో కుటుంబ పాలన కాకుండా ప్రజా పాలన చేస్తామని తెలిపారు. ప్రజలు ఆదరించి నన్ను గెలిపిస్తే చంద్రగిరి తలరాత మార్చుతారని ఆయన స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు వలపుల దశరథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ ఓ నామాలు ఎరుగని "కోనేటి"

(మొదటి పేజీ తరువాయి)

సమక్షంలో టిడిపిలో చేరాడు. వెంటనే నారా చంద్రబాబు నాయుడు కోనేటికి టిడిపి పార్టీ తరపున సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాడు. కానీ అప్పటికే ఆ నియోజకవర్గంలో టిడిపిలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా రేసులో ఉన్న పలువురు టిడిపి నేతలు కోనేటికి టికెట్ ఇవ్వడంపై నారా చంద్రబాబు నాయుడు పై నేడు కారాలు మిర్యాలు నూరుతున్నారు. వైయస్సార్సీపి హయాంలో ఎన్నో కష్టనష్టాలు పడి పోలీస్ కేసులు నమోదు చేసుకుని జైలుకు వెళ్లి పార్టీ జెండాను మోసిన తమను కాదని వైయస్సార్సీపి పార్టీ నుంచి వలస వచ్చిన కోనేటికి సత్యవేడు నియోజకవర్గం లో టిడిపి పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం ఏమిటని చంద్రబాబు నాయుడుపై కోపంగా ఉంటున్నారు. అంతేకాకుండా టిడిపి రాష్ట్ర జిల్లా నగర నియోజకవర్గ నేతలు తెలుగు తమ్ముళ్లు కార్యకర్తలు చివరికి మహిళా నేతలు కూడా కోనేటికి ఈసారి ఎన్నికల్లో సహాయ సహకారాలు అందించక ఆయన ఓటమికి లోలోపల ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా కూటమిలో కూడా కోనేటికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని చెప్పక తప్పదు. దీంతో ఆయన ఓటమి అంచులో ఉందని నియోజకవర్గ ప్రజల ఓటర్ల నుంచి వినిపిస్తున్న సమాచారం. అంతేకాకుండా ఒకపక్క కోనేటి వద్దు టిడిపి ముద్దు అంటూ గత వైయస్సార్ సిపి హయాంలో టిడిపి నేతలను ఆయన పెట్టిన కష్టాలను తెలుగు తమ్ముళ్లు గుర్తు చేసుకుంటున్నారు. అయితే రాజకీయం అంటే తెలియని కోనేటికి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఆయన జీరో అని నియోజకవర్గ అభివృద్ధిని గురించి కూడా ఆయన పట్టించుకున్న పాపాన పోలేదని అంత ఆయన కుమారుడు చేతులో పెట్టి దిష్టి బొమ్మల తయారయ్యాడైని నియోజకవర్గ ఓటర్లు ప్రజలనుంచి వినిపిస్తున్న మాటలు. అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధిని గురించి పట్టించుకోక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన తయారు చేశారని వారు బాధపడుతున్నారు. ఈసారి ఎమ్మెల్యేగా గెలుపొందినా కోనేటి వలన నియోజకవర్గానికి ఎటువంటి మేలు జరగదని కూటమి నేతలు ప్రధానంగా ప్రధానంగా టిడిపి నేతలు నుండి ప్రత్యక్షంగా పెద్ద ఎత్తున వినిపిస్తున్న ఆరోపణలు. మొత్తం మీద 2024 సార్వత్రిక ఎన్నికల్లో కోనేటి ఓటమి తప్పదని, ఇవే కోనేటికి చివరి ఎన్నికలని ప్రజలు ఓటర్లు చివరికి రాజకీయ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ పార్టీ నుంచి టీడీపీలోకి చేరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన కోనేటికి నియోజకవర్గ ప్రజలు ఓటర్లు కూటమి ప్రధానంగా తెలుగు తమ్ముళ్లు మహిళ నేతలు విజయానికి సహకరిస్తారా ...? లేకుంటే కోనేటిని ఇంటికి సాగనంపుతారా..? అనేది కొద్ది రోజుల్లో తేలనుంది.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించే పార్టీ వైకాపా

**ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటే గౌడ**

**గంగవరం, మేజర్‌న్యూస్:** పేదలందరికీ సంక్షేమ పథ కాలను అందించే పార్టీ వైయస్సార్ పార్టీ అని పలమ నేరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. వెంకటే గౌడ పేర్కొ న్నారు. మండలంలోని కల్లుపల్లె గ్రామ పంచాయ తీకి సంబంధించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, గ్రామస్థులుతో గురువారం సామరాజుపల్లె గ్రామ నందు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో మీ సహకారం కోరేందుకు నేను ఇక్కడికి వచ్చాను. ఎన్నికలు ప్రధానంగా రెండు పార్టీల మధ్య జరుగుతు న్నాయి. ఒక పార్టీ ఎన్నికలకు వెళ్లే ముందు మా పార్టీ నన్నూ గెలిపిస్తే ఈ కార్యక్రమాలు చేస్తాం అని ఏమయితే చెప్పారో అవి అమలు చేసి,మళ్లీ అధికారం నాకు ఇవ్వండి అని వచ్చిన వ్యక్తి ఒకరు. రెండో వైపు ఉన్న వ్యక్తి ఎన్నికలప్పుడు చెప్పిన మాటలు అన్నీ అది కారంలో ఉండగా విస్మరించి ఏదీ చేయకుండా మాట దాటి మళ్లీ ఎన్నికలప్పుడు కొత్త వాగ్దానాల కాగితం పట్టుకుని రావడం వచ్చి మరోసారి ప్రజలను మోసగి ంచాలని ప్రయత్నం చేస్తున్న వ్యక్తి ఇంకొకవైపు. వీళ్లిద్దరి మధ్య ఎన్నిక జరుగుతుందన్నారు. ఒక వ్యక్తి సమాజంలో ఉండే అన్ని వర్గాలూ సంతోషంగా జీవిం చాలి దానికి ఏం అవసరమో అనేటటువంటివి ఆలోచి ంచి పథకాల రూపకల్పన చేసిన వారు ఒకరు. రైతు లు, కూలీలు, మైనార్టీలు, ముఖ్యంగా మహిళలు ఇలా అన్ని వర్గాల క్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న సీఎం జగన్. ఇక రెండో వైపు ఉన్న వ్యక్తి బీదలకు ఏమయి నా సాయం చేయాలంటే తప్పూ అనేటటువంటి వ్యక్తి. పథకాల పేరిట ధనం వృధా చేసేస్తున్నారు అని చెప్పి నటువంటి వ్యక్తి. పెద్ద ఎత్తున పెద్దవాళ్లకు కొమ్ముకాసి ప్రభుత్వ ధనాన్ని దోచిపెట్టే వ్యక్తి. వీళ్ల మధ్య ధనవంతులకూ పేదలకు జరిగిన యుద్ధం ఇది అని విన్నవిస్తున్నాను.మళ్లీ మరొక్కసారి మాకు అవకాశం ఇవ్వండి. అవినీతి రహిత పాలనకు పట్టం కట్టండి. మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న నాకు(వెంకటేగౌడ), ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్పకి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాని వెంకటే గౌడ ప్రజల ను అభ్యర్థించాడు. ఈ కార్యక్రమంలో మండల నాయ కులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



# కిలివేటికి... కిక్కు తగ్గిందా...?

(మొదటి పేజీ తరువాయి)

బరిలో ఉండేందుకు పావులు కలిపి చివరికి ఆయన చివరి క్షణంలో మామకు వెన్నుపోటు పొడిచి ఆ సీటును కిలివేటి దక్కించుకున్నాడు. 2014 ఎన్నికల్లో వైయస్సార్సీపి పార్టీ తరఫున విజయం సాధించారు. అయితే 2014లో టిడిపి అధికారం లోకి వచ్చిన విషయం అందరికీ విధితమే. ఆ సమ యంలో నక్క వినయాలతో తన వ్యాపారాలను చేసు కుంటూ రూ.కోట్లు గడించాడు. 2014లో పూర్తి స్థాయిలో సూళ్లూరుపేటలోని రెడ్లతో అఖండ మెజార్టీ తో గెలిచిన ఆయన చివరికి రెడ్లను దూరం పెట్టాడు. అందితే జుట్టు అందకుంటే కాళ్లు అనేది ఆయన నైజం. దీంతో 2014లో పూర్తిస్థాయిలో రెడ్లు ఆయన కు వ్యతిరేకమయ్యారు. దీంతో 2019 ఎన్నికల్లో ఆయనకు మరో పర్యాయం సీటు ఇవ్వద్దని రెడ్ల సామాజిక వర్గానికి చెందిన బడారెడ్లు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చెప్పి ఫిర్యాదులు చేశారు. అంతే కాకుండా ఆయనకు సీటు ఇస్తే రెడ్లంతా మూకు మ్మడిగా రాజీనామాలు చేసి వేరే పార్టీలోకి వెళ్ళిపోతా మని కళాకంటిగా చెప్పారు. ఈ విషయం తెలుసు కున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓ అడుగు ముందుకేసి రెడ్లను రాజీనామాలు చేయకుండా వేరే పార్టీలోకి చేరానివ్వకుండా వైకాపాలోనే ఉండే విధంగా పావులు కలిపి ఆయన గెలుపుకు కృషి చేయాలని చెప్పారు. దీంతో రెడ్లు ఆయనకు మరోసా రి అవకాశం కల్పించి ఆయనను అఖండ మెజార్టీతో గెలిపించారు. అయితే మరో పర్యాయం కూడా అధి కారంలోకి వచ్చిన తర్వాత కిలివేటి రెడ్లను పట్టించు కోలేదు. 2024 ఎన్నికల్లో పూర్తిస్థాయిలో సంజీ వయ్యకు సీటు ఇవ్వద్దని, ఆయన స్థానంలో కొత్త వ్యక్తులకు ఇవ్వాలని అధిష్టాన పెద్దలకు ఫిర్యాదులు చేశారు. ఆయన స్థానంలో కొత్త వ్యక్తులైన కంటి స్పెషలిస్ట్ డాక్టర్ గోపీనాథ్‌కు అలాగే మాజీ మంత్రి పన పాకం లక్ష్మి భర్త పనపాకం కృష్ణయ్యకు చివరికి తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తికి కూడా ఇక్కడి నుంచి పోటీ చేయాలని జగన్కు విజ్ఞప్తి చేశారు. కిలివేటిను సత్యవేడు నియోజకవర్గానికి పంపాలని ఆయనపై పలు ఫిర్యాదులు చేశారు. అయితే ఓ బడారెడ్డి సహాయ సహకారాలతో తిరిగి 2024లో సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో కిలివేటి బరిలోకి దిగాడు. అయితే ఈ పర్యాయం పూర్తిస్థాయిలో ఆయనకు నియోజకవర్గ ప్రజలు, ఓటర్లు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు తెలుస్తు ంది. పగలంతా ఆయన చుట్టూ ప్రచారాలు చేస్తూ, రాత్రి వేళల్లో టిడిపి నేతలతో అభ్యర్థితో ఫోన్లో మంత నాలు జరుపుతూ లోలోపల ఆయన ఓటమికి ప్రయ త్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. రెడ్డి సామాజిక వర్గంతో రాజకీయం నేర్చుకున్న ఆయ న అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని పట్టించు కోకపోవడంపై రెడ్డి సామాజిక వర్గం ఆయనపై నాటికి నేటికి గుర్రుమంటున్నారు. దీంతో సూళ్లూరుపేట లో ఆయనకు 2024 ఎన్నికల్లోఎదురుగాలి వీస్తోం దని , టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని నెలవల విజయ్ శ్రీ వైపు నియోజకవర్గ ప్రజలు, ఓటర్లు చూస్తున్నారని ఆ నియోజకవర్గ ఓటర్ల ప్రజల నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా 2024 ఎన్నికలు ఆయనకు మూడోసారి కలిసి వచ్చి హ్యాట్రిక్ కొడతారా...? లేకుంటే కొట్టరా...? అనేది కొద్ది రోజుల్లో తేల నుంది. అయితే ఈయనకు మరో వికృత చేష్ట మీడియా అంటే పడకపోవడం కొస మెరుపు.

# చంద్రగిరి కోటపై జెండా ఎగరేసేది ఎవరు..?

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతి రూరల్ మండలాలు చంద్రగిరి నియోజకవర్గం కిందకు వచ్చాయి. ఈ సెగ్మెంట్ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,91,734. గల్లా అరుణ కుమారి ఇక్కడి నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగానూ పనిచేశారు. ఆమె తండ్రి పాతూరి రాజగోపాల నాయుడు రెండు సార్లు తవనంపల్లె నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. సినీ నటి రోజా సైతం టీడీపీ తరపున ఇక్కడి నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అలా చంద్రగిరి రాష్ట్రంలో వీఐపీ సీటుగా మారింది. తిరుపతి, తిరుమలకు తాగునీటిని అందించే తెలుగు గంగ, కళ్యాణి డ్యామ్ వంటి ప్రాజెక్టులు చంద్రగిరి నియోజకవర్గంలోనే వున్నాయి. ఇక్కడ ఎమ్మెల్యేలుగా గెలిచినవారిలో ఎక్కువ మంది కమ్మ సామాజిక వర్గానికి చెందినవారే కావడం గమనార్హం.

**చంద్రగిరి శాసనసభ ఎన్నికల ఫలితాలు 2024 .. చెవిరెడ్డికి చెక్ పెట్టగలరా :** ప్రస్తుతం వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరిని కేంద్రంగా చేసుకుని రాజకీయాలు చేస్తున్నారు. 2014, 2019లలో ఆయన వరుస విజయాలు సాధించారు. 2019 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి 1,27,790 ఓట్లు.. టీడీపీ అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని)కి 86,035 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా వైసీపీ 41,755 ఓట్ల మెజారిటీతో చంద్రగిరిలో విజయం సాధించింది.

**2024 ఎన్నికల విషయానికి వస్తే..** చెవిరెడ్డి కుటుంబం మంచి జోరులో వుంది. ప్రజలకు అందుబాటులో వుండటం, పలు అభివృద్ధి కార్యక్రమాలతో భాస్కర్ రెడ్డి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి కూడా ఆయనే బరిలో దిగుతారని అంతా అనుకున్నారు. కానీ చెవిరెడ్డికి బదులు ఆయన కుమారుడు మోహిత్ రెడ్డికి జగన్ టికెట్ కేటాయించారు. తండ్రి అడుగుజాడల్లో నియోజకవర్గం మొత్తం తిరుగుతున్నారు మోహిత్. టీడీపీ విషయానికి వస్తే.. చెవిరెడ్డి కుటుంబానికి చెక్ పెట్టాలని చంద్రబాబు వ్యూహాలు రచిస్తున్నారు. చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ గెలిచి దాదాపు 30 ఏళ్లు కావొస్తోంది. చివరిసారిగా 1994లో టీడీపీ ఇక్కడ విజయం సాధించింది. నాటి నుంచి నేటి వరకు చంద్రగిరి ప్రజలు టీడీపీని తిరస్కరిస్తూనే వున్నారు. అయితే ఈసారి మాత్రం పసుపు జెండా ఎగురవేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. టీడీపీ అభ్యర్థిగా పులివర్తి నానికి టికెట్ కేటాయించారు. వరుసగా రెండు సార్లు ఓడిపోయిన సానుభూతితో పాటు టీడీపీ జనసేన బీజేపీ కూటమి కారణంగా తాను విజయం సాధిస్తానని నాని ధీమా వ్యక్తం చేశారు.

**రోజుకు మారుతున్న సమీకరణాలు...** తెలుగుదేశం పార్టీ రోజుకు చంద్రగిరి నియోజకవర్గంలో బలపడుతోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వన్‌సైడ్‌గా ఉన్న తిరుపతి రూరల్ మండలంలో ముఖ్య నాయకులంతా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పెరుమళ్ళపల్లికి డాలర్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి, పుదిపట్ల గ్రామ సర్పంచ్ బడి సుధా యాదవ్, పద్మావతి పురం మాజీ సర్పంచ్ గణపతి నాయుడులతో పాటు పలువురు ముఖ్య నేతలు తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు. దీంతో తిరుపతి రూరల్ మండలంలో టిడిపికి మరింత బలం వచ్చింది. చంద్రగిరి మండలంలో అయితే పల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి, ఆమె భర్త రమణమూర్తి, వ్యవసాయ అగ్రికల్చర్ కమిటీ మాజీ చైర్మన్ సురేష్ రెడ్డి, చంద్రగిరి సర్పంచ్ రూప రామ్మూర్తి లతో పాటు పలువురు ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అదేవిధంగా పాకాల మండలంలో జడ్పిటిసి నంగాపద్మజా రెడ్డి, నంగా బాబు రెడ్డి, మొగరాల సర్పంచ్ మధు నాయుడులతో పలువురు ముఖ్య నేతలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. రామచంద్రపురం మండలంలో మాజీ జెడ్పిటిసి గౌరీ భర్త బాబు యాదవ్, ధనంజయులు, ఇతర పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరడంతో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న అనుపల్లి గ్రామపంచాయతీలో తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. నియోజకవర్గం మొత్తం మీద పలువురు నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేయడంతో పార్టీకి మరింత బలం పుంజుకుంది. దీంతో 30 సంవత్సరాల చరిత్ర తిరగరాసేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉత్సాహంగా ముందుకు పోతున్నారు.

**చరిత్రను తిరగరాస్తాం: నాని....** చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీని గెలుచుకొని చంద్రగిరి కోటపై టిడిపి జెండాను ఎగరవేసి చరిత్రను తిరగరాస్తామని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాని తెలుపుతున్నారు. నాని చాకచక్యగా నియోజకవర్గంలో పర్యటిస్తూ వైసీపీలో కొద్ది అసంతృప్తిలో ఉన్న వారిని పసిగట్టి వారిని తెలుగుదేశం పార్టీలోకి తీసుకొని రావడంలో అయ్యారు. అదేవిధంగా పార్టీ టికెట్ ఆశించి భంగపడిన వారిని కూడా పార్టీలోకి చేర్చుకుని తన గెలుపుకు సహకరించాలని అభ్యర్థిస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గం లో పసుపు జెండా ఎగరవేసేందుకు టిడిపి నాయకులు కార్యకర్తలు సిద్ధపడుతున్నారు. తాము కచ్చితంగా గెలిచి తీరుతామని చెబుతున్నారు. కొంత మంది తాము గెలిచిపోయాం మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నట్లుగా తెలుపుతున్నారు.

**గెలుపు ధీమా వ్యక్యం చేస్తున్న మోహిత్ రెడ్డి...** చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి గత పది సంవత్సరాలగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సీఎం జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ కార్యక్రమాలు తమను గెలిపిస్తాయని ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్ రెడ్డి ధీమ వ్యక్తం చేశారు. అయితే పార్టీలో కొంతమంది నాయకులు పోయినంతమాత్రాన పార్టీకి నష్టం లేదని ఓటర్లు టిడిపి వైపు వెళ్లలేదని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని చెబుతున్నారు. పోస్టల్ బ్యాలెట్ లో కూడా తమకు 80 శాతం వరకు ఓట్లు పడ్డాయని మోహిత్ రెడ్డి చెప్తున్నారు. ఏది ఏమైనప్పటికీ చంద్రగిరి కోటపై జెండా ఎవరు ఎగరేస్తారన్న విషయం మే 13వ తేదీన ప్రజలు నిర్ణయిస్తారు. ఎన్నికల కౌంటింగ్ అయ్యేంతవరకు ఉత్కంఠత రేపుతోంది. అంతవరకు ప్రజలు నాయకులు రాజకీయ విశ్లేషకులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

## ఆరణి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు గెలుపు కోసం నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల పాటి బుజ్జిబాబు నగర అధ్యక్షులు సిబ్యాల సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచార నిర్వహించారు. శ్రీనివాసులు గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఇంటింటికి వెళ్లి కర పత్రాలను అందజేశారు. ఆరని గెలిస్తేనే తిరుపతి అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు అవిలాల ముని కష్ణయ్య దాము నాయి బ్రాహ్మణ సోదరులు సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల తనిఖీ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన ఎన్ఆర్ కమ్మపల్లి, కాలేపల్లి, కుప్పం బాలురు, కొత్త కండ్రిగ, కేంద్రాలను ఎన్నికల అధికారి కైలాస్ వాంకెండ్ గురువారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని సమస్యాత్మక ప్రదేశాలలో కేంద్ర, రాష్ట్ర బలగాలను వినియోగించుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో, ఉషారాణి, ఆర్ఐ కృష్ణమ్మ, ఎస్సై, చిరంజీవి, బిఎల్‌వోలు పాల్గొన్నారు.



## ఆరణి గెలుపునకు భువన్ ఇంటింటా ప్రచారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం బిజెపి బలపరుస్తున్న ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం గురువారం తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్, టిడిపి నాయకులు పి భువన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. 32వ డివిజన్ పరిధిలోని కోట కొమ్మల వీధి, లేఅవుట్ రెడ్డి అండ్ రెడ్డి కాలనీలలో ఇంటింటికి వెళ్లి వరుస నెంబర్ 3 గాజు గ్లాసు గుర్తుకు, ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు కమలం గుర్తు లకు  ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధితో పాటు తిరుపతి మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని భువన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రచారంలో మహేష్ రెడ్డి, మనోజ్, ఈశ్వర్, హరీష్, కవిత, యశోద, ప్రమీల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సూపర్-6 పథకాలతో అన్ని వర్గాలకు మేలు

**కోట, మేజర్‌న్యూస్:** వైకాపా ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని టిడిపి రైతు విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కోట మండలం కొత్తపాలెం, విశ్వనాథ పుర అగ్రహారం గిరిజన కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెల్లూరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఇంటింటికి వెళ్లి సూపర్ -6 పథకాలను గురించి వివరించారు. చంద్రబాబు హయాంలో కార్పొరేషన్ల ద్వారా అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సోము శ్రీనివాసులు రెడ్డి, దేశి రెడ్డి వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ నారాయణ, సురేంద్ర, బూత్ కన్వీనర్ చేవూరు కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ కోటేశ్వరరావు, రాయపు శంకర్, బల్లెం ప్రదీప్, దుంపల కోటేశ్వరరావు, మల్లకుంట నాగరాజు, మామిడిపూడి హేమంత్, పవన్, రాయ్ సుబ్రహ్మణ్యం, దానమణి, గంగాధర్ పాల్గొన్నారు.



## నరేంద్ర మోదీని కలిసిన పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి

**వాకాడు, మేజర్‌న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతి పర్యటన సందర్భంగా రేణిగుంట ఎయిర్ పోర్ట్‌లో గురువారం బిజెపి గూడూరు నియోజవర్గ కన్వీనర్, వాకాడు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నమస్కరించారు. వాకాడు మండలం జమీన్ కొత్తపాలెం గ్రామానికి చెందిన పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి సర్పంచిగా, గతంలో మండల పరిషత్తు ఉపాధ్యక్షుడిగా, ప్రస్తుతం బిజెపి గూడూరు కన్వీనర్‌గా పురుషోత్తం రెడ్డి ఉన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలిసే అవకాశం తనకు రావడం  నాజన్మ సుకృతంగా భావిస్తున్నానన్ని పురుషోత్తం రెడ్డి అన్నారు.



# 22ఏ నుంచి నగర ప్రజలకు విముక్తి కలిగిస్తాం

**- పెద్దకాపు లే అవుట్ మార్గం సమస్యను పరిష్కరిస్తాం**

**- బీజేపీ నేత నవీన్ కుమార్ రెడ్డి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నోఏళ్ల నుంచి 22 ఏ నుంచి ఇబ్బంది పడుతున్న నగర ప్రజలకు విముక్తి కల్పిస్తూ వారికి న్యాయం చేస్తామని బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని పెద్దకాపు వీధి, చింతల చేను, డిభిఆర్ రోడ్డు పరిసర ప్రాంతాలలో తరతరాలుగా అనుభవిస్తున్న ఆస్తులపై హక్కు లేదు అని, కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 22 ఏ నుంచి విముక్తిని కలిగించి తమ స్థలాలపై పూర్తి హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్‌లు చేసుకునే అవకాశాన్ని ప్రతి ఒక్కరికి కల్పిస్తామని తెలిపారు. తిరుపతిలో 22ఏను బూచిగా చూపించి నగర ప్రజలను మానసికంగా హింసించారని "తరాలు మారుతున్నా తమ తలరాతలు మారడం లేదని, తాము అనుభవిస్తున్న ఆస్తులపై తమ బిడ్డలకు సైతం రిజిస్ట్రేషన్ చేయించలేకపోతున్నామన్న బాధను అధికార పార్టీ నాయకులు ఆసరాగా తీసుకొని సొమ్ము చేసుకోవాలని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. పెద్దకాపు వీధి నుంచి తిరుమల బైపాస్ రోడ్డుకు వెళ్లే రోడ్డు మార్గాన్ని త్రవ్వేసి సంవత్సర కాలం పూర్తవుతున్నా ఉద్దేశపూర్వకంగా ఆ ప్రాంత ప్రజలను, హొటల్, లాడ్జిల యాజమాన్యులను స్వార్థ ప్రయోజనాల కోసం ఇబ్బందులకు గురిచేశారని ఎన్డీఏ అభ్యర్థి గెలిచిన వెంటనే పెదకాపు లే అవుట్ రోడ్డు మార్గం సమస్యను పరిష్కరిస్తామన్నారు. వైకాపా నాయకులు కొన్ని ప్రాంతాలకు 22ఏ మినహాయింపు సంతోషకరమని, మరి పెద్దకాపువీధి పరిసర ప్రాంతాలలో నివాసముంటున్న వారికి ఎందుకు మినహా యింపు ఇవ్వలేదో ప్రజలందరూ అధికారపార్టీ నాయకులను ఓటు కోసం వచ్చినప్పుడు నిలదీయాలన్నారు. 22ఏ కారణంగా తమ బిడ్డల ఉన్నత చదువుల కోసం, ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం తమ పూర్వీకుల నుంచి అనుభవిస్తున్న ఆస్తులను బ్యాంకులలో తాకట్టు పెట్టాలన్నా, తమ బిడ్డలకు గిఫ్ట్ డీడ్ ఇవ్వాల న్నా రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేయడంతో మానసికంగా అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలిచిన వెంటనే ఎటువంటి లంచాలు లేకుండా 22ఏను రద్దు చేయించి రిజిస్ట్రేషన్లు జరిగే విధంగా స్థానిక ప్రజల పక్షాన అండగా నిలిచి న్యాయం చేస్తామని నవీన్ హామీ ఇచ్చారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి

**ఆరాచక పాలనను సాగనంపండి : డాలర్స్ దివాకర్ రెడ్డి**



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి, చంద్రగిరి, తిరుపతి నియోజకవర్గాల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, పులివర్తి నాని, జంగాలపల్లి శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయం కోసం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన అంతమొందించి తెలుగుదేశం,జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ  కార్యాలయం సీజ్

**- నాయకులు హంగామాతో కార్యాలయం సీజ్**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలనేపథ్యంలో రేణిగుంట పట్టణంలో అధికార వైసీపీ పార్టీ కార్యాలయం సీజ్ చేసిన ఎన్నికల అధికారులు. గురువారం ఉదయం నుండి పట్టణంలో ఉన్న వైసిపి కార్యాలయం వద్ద నాయకులు హడావిడి ఎక్కువగా ఉండటంతో ఓ నాయకుడు తన సన్నిహితులను పిలిపించుకొని ఆ ప్రాంతం అంతా నాలుగు చక్రాల వాహనంతో మితిమీరిన  హంగామా సృష్టించడంతో ఎన్నికలవేళ ఓటర్లకు తాయిలాలిస్తున్నారని ప్రచారం మారుమోగడంతో స్థానికంగా ఓటర్లు ఎన్నికల పత్రాలు తీసుకొని పార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవడంతో స్థానికులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎన్నికల అధికారులు పార్టీ కార్యాలయం సందర్శించి కార్యాలయంలో ఉన్న పలు ఎన్నికల సామాగ్రిని స్వాధీనం చేసుకొని పార్టీ కార్యాలయం సీజ్ చేసి కార్యాలయానికి ఉన్న రంగులను తొలగించారు. ఈ ఘటనపై ఎంపీడీవో అని వివరణ కోరగా ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్‌కి 200 మీటర్లు సమీపంలో పార్టీ కార్యాలయం ఉన్న కారణంగా సీజ్ చేశామని తెలిపారు.



# ఓటమి భయంతోనే విదేశాలకు జగన్

**యూరప్ పర్యటనకు జగన్‌కు అనుమతి ఇవ్వకండి : శంకర్ నారాయణ**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

జగన్మోహన్ రెడ్డి అధికార చేపట్టి రాష్ట్రంలో అరాచక, దౌర్జన్యాలకు, హత్యలకు మూల కారకుడుగా నిలిచారని, అయితే సీఎం జగన్ ఇటీవల హైదరాబాద్ సిబిఐ కోర్టులో విదేశీయ పర్యటనకు అనుమతి కావాలని లేఖ ద్వారా కోరారని, ఇటువంటి తరుణంలో రాష్ట్రంలో జరిగిన అన్ని ఘటనలకు కారణమైన జగన్ విదేశీయ పర్యటనకు అనుమతి ఇవ్వద్దని టిడిపి నగర అధ్యక్షుడు వట్టికుంట శంకర్ నారాయణ సిబిఐ న్యాయ స్థానానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో సిబిఐ కోర్టుకు అనుమతి కోరిన విషయాన్ని తెలియజేస్తూ ఆయన మాట్లాడారు. 2019లో రాజకీయ అరంగేట్రం చేసిన భూమన అభినయ రెడ్డికి ఇంత స్వల్ప కాలంలో కోట్ల రూపాయల ఆస్తులు ఏ వ్యాపారం చేసే సంపాదించాడో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తాను 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల అధి కారికి దాఖలు చేసిన నామినేషన్ పత్రం చిన్నపాటి పుస్తకంలో ఉందని, అందులో తన పేరుపై ఉన్న ఆస్తులు, బ్యాంకు బాలన్సులు, ఫిక్స్ డ్ డిపాజిట్లు కోట్ల రూపాయలు లెక్కను చూపారన్నారు. ఇంత తక్కువ వ్యవధిలో అభి నయ రెడ్డికి ఇంత విలువైన ఆస్తులు ఎలా వచ్చాయో తిరుపతి ప్రజలందరికీ తెలుసన్నారు. ఇకనైనా వైసీపీ నాయకులు హుందాగా ఓటమిని ఒప్పుకొని ప్రశాంత జీవితం గడపాలన్నారు. సమావేశంలో బాలకృష్ణారెడ్డి, చిన్నా రాయల్, రెడ్డప్ప నాయుడు పాల్గొన్నారు.

## తపాలా జీవిత బీమా ఏజెంట్ల నియమానికి దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వం తపాల శాఖలో భాగమైన తపాలా జీవిత బీమా, జీవిత బీమా రంగంలో 139 వసంతాలు పూర్తి చేసుకొని, 140వ సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా తమ ఖాతాదారులకు, సేల్స్ ఫోర్స్‌కి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తపాలా జీవిత బీమా ఏజెంట్లుగా తిరుపతి డివిజన్ లోని పలు ప్రాంతాలలో పని చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తపాలా జీవిత భీమా డెవలప్మెంట్ ఆఫీసర్ రంజిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.తపాలా జీవిత బీమా, తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ ను ఇస్తూ కోట్లాది మంది భారతీయులకు జీవిత బీమా కల్పిస్తూ వారికి ఆర్థిక భద్రతను ఇస్తుంది. ఈ తపాలా జీవిత బీమా ఏజెంట్లకు ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ ఉంటాయన్నారు. అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు 9వ తేదీ నుంచి 18వ తేదీ లోపల తపాల సీనియర్ సూపరింటెండెంట్ వారి కార్యాలయము ప్రధాన తపాలా కార్యాలయము తిరుపతి చిరునామాను సంప్రదించవచ్చునన్నారు. ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు అప్లికేషన్స్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అప్లికేషన్స్ పరిశీలన ఏజెంట్ల ఎంపిక 22 తేదీన ఉంటుందన్నారు. విద్యార్హతలు ఎస్ ఎస్ సి, వయసు :18 పైన ఉండాలని వివరాలకు 0877 2289201బీ9390736277 లను సంప్రదించ వచ్చునన్నారు.

## యోగా సాధన కమిటీలో శ్రీకాళహస్తి వాసి ఎంపిక




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నాలుగవ జాతీయ యోగసాన జడ్జెస్ ట్రైనింగ్ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో యోగసాన భారత్ వారి ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రం పట్టీయాలలో యోగసాన భారత్ కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ నలుమూలలు నుంచి అనేకమంది యోగ మాస్టర్లు పాల్గొని వారి ప్రదర్శనను అందించారు. దీనిలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణ వాస్తవ్యురాలు అంతర్జాతీయస్థాయి సర్టిఫికెట్ పొందిన యోగా ఛాంపియన్. మాస్టర్ సుజాత జాతీయ స్థాయి యోగసాన జడ్జిల ట్రైనింగ్ కార్యక్రమంలో ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చీఫ్ కోచ్ చంద్రకాంత్ మిత్ర సెక్రటరీ జనరల్ జైదీప్ ఆర్య చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మరో మాస్టర్ అయినటువంటి భారతి నాట్టార్ యోగా శిష్యులు మాస్టర్ సుజాతకు సన్మానం చేసి అభినందించారు. మాస్టర్ సుజాత మాట్లాడుతూ జాతీయ స్థాయి మాస్టర్స్ ట్రైనింగ్ కార్యక్రమం పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## ఆరణిని గెలిపించుకోవడమే లక్ష్యం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎంఆర్‌పల్లి 20 డివిజన్ నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోడళ్ళు ఆరణి శిరీష, ఆరణి శ్రావణి ప్రచారంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో వారిని గజమాలతో సన్మానించడం జరిగింది. ఇంటింటికి ప్రచారంలో భాగంగా ప్రజలతో వారు మాట్లాడుతూ గాజు గ్లాస్ కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.. అనంతరం హేమంత్ రాయల్ మాట్లాడుతూ తిరుపతిలో ఆరణి శ్రీనివాసులు గెలుపు తధ్యమన్నారు. త్వరలో తిరుపతికి ప్రశాంతమైన వాతావరణం రాబోతుందని. అరాచక పాలన భూదందాలు, గంజాయిని అరికట్టాలంటే గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నాగేంద్రబాబు, గంగులయ్య, దాము ఆచారి, రాజశేఖర్, వాసు,చంటి, శేఖర్, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక బాలాజీ కాలనీలోని సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

**సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కృత్తిక పూజలు :** స్థానిక పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో కృత్తిక సందర్భంగ ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

**- భూమన వ్యవహార శైలితో కూటమిలోకి కార్పొరేటర్లు**

**- కార్పొరేటర్లకు కాపల పెట్టి కాపాడుకుంటున్నారు : ఆర్సీ మునికృష్ణ**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్పొరేటర్లకు కాపలా పెట్టి మరి కాపాడుకోవాల్సిన పరిస్థితులు భూమన కరుణాకర్ రెడ్డికి వచ్చాయని టిడిపి కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ ఎద్దేవా చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం మాట్లాడారు. భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ రెడ్డి ప్రవర్తన శైలితో విసుగు చెంది ఇప్పటికే కొంతమంది కార్పొరేటర్లు కూటమి పార్టీలలో చేరడం జరిగిందన్నారు. తిరుపతి నగరపాలక సంస్థలు బిసి మహిళకు మేయర్ పదవిని కట్టబెట్టి కుర్చీకే పరిమితం చేశారని, నగరపాలక సంస్థ పరిధిలో జరిగే పనుల పరిశీలనకు అధికారులు వెంట రావాలన్నా డిప్యూటీ మేయర్‌గా ఉన్న అభినయ రెడ్డి చెబితే వస్తామని చెప్పడం ఇందుకు నిదర్శనమన్నారు. వైసీపీ మళ్ళీ అధికారంలోకి వచ్చి తిరుపతిలో అభినయ రెడ్డి గెలిస్తే తిరుమల నుండి కుక్కల దొడ్డికి రోడ్డు మార్గాన్ని నిర్మించాలని ప్రణాళికలు వేస్తున్నారని, అదే జరిగితే తిరుపతి అభివృద్ధి ఆగిపోతుందన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు వేసాం అని ప్రచారం చేసుకుంటున్నారు కానీ భూమన కుటుంబానికి సంబంధించిన సొమ్ముతో ఏమైనా మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం చేశారా అని ప్రశ్నించారు. తిరుపతిలో నియంత పాలన పోవడానికి సమయం ఆసన్నమైందని కూటమి అభ్యర్థి విజయానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగంపాలక సంస్థ పరిధిలో ఏ పనులు చేస్తున్నారో కూడా కార్పొరేటర్లకు తెలియకుండా గోప్యత పాటిస్తారని, ఒక సందర్భంలో మేయర్ కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారన్నారు. అన్నా అనిత యాదవ్, అన్నా సంధ్య యాదవ్ మాట్లాడుతూ కౌన్సిల్లో ఒత్తిళ్లకు తట్టుకోలేకనే బయటకు వచ్చామని, ఎన్నడూ లేనివిధంగా తిరుపతిలో గంజాయి విచ్చలవిడి వినియోగంతో యువత తమ భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని, కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే గంజాయి పూర్తిస్థాయిలో అరికట్టడానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కల్పన యాదవ్, సీకే రేవతి, వరికుంట్ల నారాయణ పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం కూటమితోనే

**టీఎన్టీపీసీ జోన్-4 బాధ్యులు ఆంబూరు సింధుజ పిలుపు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికులకు సముచిత న్యాయం జరగాలన్నా, సంక్షేమం ఫలాలు అందాలన్నా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని టిఎన్టిఎసి జోన్-4 బాధ్యులు ఆంబూరు సింధుజ అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్మికుల సంక్షేమాన్ని కోరుకునేది కూటమి ప్రభుత్వమే అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అక్రమాలు, ఇసుక దోపిడి, భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేసారన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గ్లాస్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిఎన్టియుసి నాయకులు రెడ్డప్ప నాయుడు, మహేష్, ఆముదాల తులసీదాస్ పాల్గొన్నారు.

## ఆరణి గెలుపునకు కుటుంబ సభ్యులు ప్రచారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం బిజెపి బలపరుస్తున్న ఎన్డీఏ కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం వారి కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. గురువారం తిరుమల ఆర్బి సెంటర్, సి టైప్, డి టైప్, న్యూ సి టైప్ క్వాటర్స్ ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ తిరుమల అధ్యక్షుడు రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఆరణి శ్రీనివాసులు వరస నెంబర్ 3 గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి కుటుంబ సభ్యులు శిరీష, శ్రావణి, రాజ లక్ష్మి, పద్మజ, సంధ్య పాల్గొని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి డబ్ల్యు కె శివ షణ్ముగం, సెక్రెటరీ దేవరాజ్, వైస్ ప్రెసిడెంట్లు ఏపీ ఆనంద్ బాబు, కే బాలాజీ, సెక్రటరీలు ఎం ఆర్ బాలాజీ, ప్రచార కార్యదర్శి జె రామచంద్ర రాజు, కొండా రవి, చంద్రశేఖర్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విశ్వనాథం, పవన్‌కుమార్, కార్యకర్తలు పవన్, లడ్డీ శీను, మధుబాబు, సంతోష్, మహేష్, జనసేన పార్టీ నాయకులు అశోక్ కుమార్, జీవన్ రాయల్, పగడాల రమణ, హరి, పవన్, ఆర్య రెడ్డి, తేజ, మోహన్ రాజు, సుభాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి

**- సూపర్ సిక్స్ పథకాలను వివరించిన టీడీపీ నాయకులు**

**సి.మల్లవరం టీడీపీ ఇన్చార్జ్ మనోహర్ చౌదరి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యరులను గెలిపించడం వల్ల రాష్ట్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని సి.మల్లవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మనోహర్ చౌదరి తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం సీమల్లవరం గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీ నగర్‌లో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చంద్రగిరి టిడిపి ప్రచారం చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మల్లవరం పంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో వందలాది మంది తెలుగు తమ్ముళ్లు మహిళలు కలిసి పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతాలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే జరిగే మేలును వివరించారు. స్థానిక మహిళలు వారికి అడుగడుగునా కర్పూర హారతులతో పూలమాలతో స్వాగతం పలికారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఖచ్చితంగా పులివర్తి నానిని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. మనోహర్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ పదేళ్ల పాటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో మఠం భూములను, ఇసుకను, ఎర్రచందనాన్ని దోచుకుని కోట్లకు పడగలేత్తారని ఆరోపించారు. చెవిరెడ్డి తన అనుచరులకు తప్ప నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని మండిపడ్డారు. తీరా ఓడిపోతామని తెలిసి ఇప్పుడు ఒంగోలుకు పారిపోయి ఎలాంటి రాజకీయ అనుభవం లేని తన కొడుకుని ఇక్కడ నిలబెట్టారని ఎద్దేవా చేశారు. 100 శాతం చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని అయితే తాము నాని మెజార్టీ కోసం ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రభు, రవిచంద్ర పాల్గొన్నారు.

## ఉదయం 5 గంటలకే పోలింగ్ కేంద్రాలకు

# ఏజెంట్లు రావాలి

### - నియోజకవర్గ ఎన్నికల అధికారి అదితి సింగ్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో పాల్గొని అభ్యర్థులు, ఏజెంట్లు ఉదయం 5 గంటలకే పోలింగ్ కేంద్రాలకు రావాలని 167 - తిరుపతి నియోజకవర్గ ఎన్నికల అధికారి అదితి సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ఏజెంట్ అదే పోలింగ్ స్టేషన్ లేదా పక్కన ఉన్న పోలింగ్ స్టేషన్‌లో ఓటర్ గా ఉండాలని తెలిపారు. తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో పోలింగ్ ఏజెంట్‌ను నియమించడంలో ఇబ్బంది ఏర్పడితే, పోలింగ్ ఏజెంట్ తప్పనిసరిగా ఎపిక్ కార్డ్, ఎన్నికల కమిషన్ సూచించిన ఏదైనా ఇతర ప్రత్యామ్నాయ పత్రాన్ని కలిగి ఉండాలన్నారు. పోలింగ్ ఏజెంట్ తన ఫోటోను అతికించి ఫారం-10లో ఒరిజినల్ నియామక పత్రాన్ని తీసుకురావాలి. ఏజెంట్లు పెన్ను, పేపర్, పెన్సిల్ ఆ పోలింగ్ స్టేషన్ తాజా ఎలక్టోరల్ రోల్ కాపీని తీసుకురావాలని తెలిపారు.

**ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి....**

ఓటు వేసేందుకు వచ్చే వారు తమ వెంట ఓటర్ గుర్తింపు కార్డు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్టు, సర్వీస్ గుర్తింపు కార్డు, వికలాంగుల గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, డ్రైవింగ్ లైసెన్స్, స్మార్ట్ కార్డు(రిజిస్ట్రార్ జనరల్ జారీ చేయబడినది), పింఛన్ ధృవీకరణ పత్రము, ఉద్యోగి గుర్తింపు కార్డు లలో ఏదో ఒకటి తప్పక తీసుకు రావాలని అదితి సింగ్ తెలిపారు.

**మాక్ పోల్ నిర్వహణ....**

పి. ఓ.13న ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్‌ను ప్రారంభిస్తారు. కాబట్టి, పోలింగ్ ఏజెంట్లు ఉదయం 5గంటలకే పోలింగ్ కేంద్రాలు చేరుకుని ముందే రిపోర్ట్ చేయాలి. ఏజెంట్లు హాజరు కానప్పటికీ, పి.ఓ. మాక్ పోల్ నిర్వహణను కొనసాగిస్తారని 167 - తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలలన్నింటినీ

# 10న సెక్టోరియల్ అధికారులకు అప్పగించండి

**- పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చండి**
**- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** మే 13 న పోలింగ్ నిర్వహణ కు కేటాయించిన అన్ని పాఠశాలలను సెక్టోరల్ అధికారికి ఈ నెల 10వ తేదీ లోపు అప్పగించాలని ఎంఈఓ లను జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షణ్మోహన్ ఆదేశించారు.గురువారం జిల్లా సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంఈఓ లతో పోలింగ్ కేంద్రాలలో మౌలిక సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజు సమీపిస్తు న్నందున జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన అన్ని పాఠశాలలను శుభ్రం చేసి పోలింగ్ నిర్వహణకు అవసరమైన విద్యుత్తు, టాయిలెట్స్, ఫర్నిచర్, త్రాగునీటి వసతి తదితర సౌకర్యాలు అన్నింటిని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సెక్టోరల్ అధికారులకు ఈనెల 10వ తేదీలోపు అందించాలని తెలిపారు. పాఠశాలలో కాకుండా ప్రభుత్వ భవనాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో పంచాయతీ సెక్రటరీలు మౌలిక వసతులను కల్పించాలని వీరు సంబంధిత సెక్టోరల్ అధికారికి పదవ తేదీ లోపు అప్పగించాలన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా అవసరమైన ఫర్నిచర్ ను హైస్కూల్ నుండి తెప్పించి ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో నీటి వసతి తో కూడిన టాయిలెట్స్ శుభ్రం చేసి ఉంచాలన్నారు. ఈనెల 12,13వ తేదీలలో అనగా ఆదివారం, సోమవారాలలో పాఠశాల వాచ్ మెన్ లు, ఆయాలు అందుబాటులో ఉండాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న ఆర్ ఓ ప్లాంట్లు పనిచేస్తున్నది లేనిది పరిశీలించాలని పోలింగ్ రోజున ఓటర్లకు కూడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి వసతి ఉండాలన్నారు. ర్యాంపు సౌకర్యం ఏర్పాటు చేయాలని,పోలింగ్ సిబ్బందికి భోజన సౌకర్యం నిమిత్తం కిచెన్ షెడ్స్ ను శుభ్రం చేయించి అందుబాటులో ఉంచాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఎటువంటి వేస్ట్ మెటీరియల్ ఉన్న దానిని పూర్తిగా తొలగించాలని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రం కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఒకే పాఠశాల ప్రాంగణంలో ఉన్నట్లయితే మైకును అందుబాటులో ఉంచు కోవాలన్నారు. పోలింగ్ నిర్వహణకు పక్కాగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎటువంటి ఇబ్బందులు ఉన్న సంబంధిత ఆర్ ఓ ద్వారా పరిష్కరించు కోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు పంచాయతీ రాజ్ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు, ఇతర సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంఈఓ లు పాల్గొన్నారు.

# మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి.. వైసీపీని తరిమి కొట్టండి

**-తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం**
**- వైసిపి నుండి 100 కుటుంబాలు తేదేపాలోకి చేరిక**



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గ ప్రజలకు, అన్నలకు, అక్కా చెల్లెళ్లకు, అవ్వ, తాతలకు, తమ్ముళ్లకు, నాయకులు కార్యకర్తలు అభిమానులు మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని తెలుగు దేశం పార్టీకి ఓట్లు వేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించాలని, అలాగే ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించాలని. వైసీపీని తరిమికొట్టాలని గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి, పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానాంకి నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు ఉచ్చురు వెంకటేస్వర్లు రెడ్డి ల అధ్యక్షతన వల్లిపేడు పంచాయతీ లో స్థానిక నాయకుల సీనియర్ పాత్రికేయులు ముచ్చకాయల నందకుమార్ అధ్వర్యంలో గురువారం ఆయన అనుచరులు 100 కుటుంబాలు వైసిపి నుండి తెలుగుదేశం పార్టీ లో చేరారు. వారిని గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించి పార్టీ కండువా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గూడూరు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గం లోని అన్నిచోట్ల నుంచీ వైసీపీ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదల్కెంది. గూడూరు నియోజకవర్గని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పాశం సునీల్ కుమార్ అన్నారు. కార్యక్రమం లో ,జనసేన జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్,సురేష్ బాబు,రాజశేఖర్ రెడ్డి,లింగారెడ్డి,వేదనపర్తి భాస్కర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,కీరవాణి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు దువ్వూరు భారతి రెడ్డి,నెలటూరు చిరంజీవి,బెల్లంకొండ వెనయ్య, అంకయ్య, శ్రీనివాసులు, పుట్టయ్య, వరప్రసాద్, రవీంద్ర, కిష్టయ్య, మురళి, దొడ్ల నాగరాజు, దొడ్ల శివయ్య, శంకరయ్య, బండి మురళి, కస్తూరయ్య, మహేశ్వరయ్య, రత్నయ్య, షఫీ, బిజెపి నాయకులు బత్తల నాగరాజు, జనసేన నాయకులు జమానా బాషా ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్య తీరుస్తా

### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశంలో నిరుద్యోగ సమస్య తీరుస్తామని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దెయ్యాల రమేష్ అన్నారు. మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలకు రోజుకు 400 రూపాయలు అందిస్తాం. నిరుద్యోగ సమస్య తీరుస్తాం, రాష్ట్రంలో ప్రత్యేక హెూదా వస్తే ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోచారెడ్డి శివారెడ్డి, యుగంధర్ రాజు పాల్గొన్నారు.



# దొంగ ఓట్లతో గెలిచేందుకు భూమన చూపు

**- దొంగ ఓట్లపై ఈసి కఠినంగా వ్యవహరించాలి : ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైసిపి పాలనలో ప్రజల నుండి సంపాదించిన అవినీతి సొమ్ము, దొంగ ఓట్లతో తన కొడుకుని గెలిపించుకునేందుకు భూమన కరుణాకర్ రెడ్డి చూస్తున్నారని, దొంగ ఓట్లు అడ్డుకునేందుకు ఎన్నికల కమిషన్ అటువంటి వారిని గుర్తించి కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో 42 వేల ఓట్ల స్లిప్పులు వెనక్కి రావడం వెనుక దొంగ ఓట్ల చేరికలే కారణమని ఆరోపించారు. గురువారం రాఘవేంద్ర నగర్ కాలనీలోని టిడిపి కార్యాలయంలో కాలనీవాసులతో ఆరణి శ్రీనివాసులు సమావేశమైయ్యారు. తమకు చెందిన అప్రూవ్డ్ కాలనీ రాఘవేంద్ర నగర్ ను హథిరాంజీ మఠం పేరుతో బ్లాక్ లిస్ట్‌లో పెట్టినట్లు కాలనీవాసులు దృష్టికి తీసుకొచ్చారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, ప్రభుత్వం ఏర్పాటు కాగానే సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తిరుపతిలో దొంగ ఓట్ల నియంత్రణకు ఎన్నికల సంఘం



కఠినంగా వ్యవహరించాలని మీడియాతో మాట్లాడుతూ ఆరణి శ్రీనివాసులు కోరారు. దొంగ ఓట్ల తొలగింపుకు ఎన్డీఏ కూటమి మొదటి నుంచి పోరాటం చేసినట్లు తెలిపారు. 34 వేల దొంగ ఓట్లు చేర్పించారని మేం ఆరోపిస్తే నేడు నలభై రెండు వేల ఓట్ల స్లిప్పులు వెనక్కు రావడం అంటే అవి దొంగ ఓట్లేనని ఆయన ఆరోపించారు. అవినీతి సొమ్ము, దొంగ ఓట్లతో తన కొడుకును గెలిపించుకునేందుకు భూమన కరుణాకర్ రెడ్డి చూస్తున్నారని దీన్ని పూర్తిస్థాయిలో తెలుగుదేశం, జనసేన, బిజేపి శ్రేణులు అడ్డుకుంటాయన్నారు. మార్పు కోసం జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసుకు ఓటేసి తనను గెలిపించాలని ఆయన కోరుతూ ఎంపికి కమలం గుర్తుకు ఓటేసి వరప్రసాద్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, మోహన్, శ్రీధర్ వర్మ, శ్రీహరి నాయుడు, రాఘవేంద్రనగర్ కాలనీ అసోషియేషన్ ప్రతినిధులు వెంకటయ్య నాయుడు, శ్రీనివాస రాజు, వెంకట స్వామి, కాలనీవాసులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మీనారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



## గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా వి. కే. షోరూం అధినేత మల్లికార్జున వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్లు షరీనా, రాజా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక వారు మా ఆసుపత్రి నందు గత పది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు .జే.వి.వి. వారు ఉత్తమ పౌర సమాజమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను పోగొడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తున్నారు అన్నారు. పేదవారికి, వికలాంగులకు అన్ని విధాల సహాయం చేస్తున్న జే.వి.వి సభ్యులందరికీ మా ఆసుపత్రి సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూన్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జె.వి.వి అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచు నారాయణ, రామ మోహన్, సుబ్బారావు, గుర్రం విజయ్ బాబు, ప్రభాకర్, కటకం శ్రీనివాసులు, మాముడూరు రాధయ్య, శ్రీనివాస్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## నిఘా అధికారులు నిద్రపోతున్నారా.!

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఓటర్లను తమ వైపు మళ్ళించుకోవడానికి కొన్ని ప్రధానపార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు పోటీలు పడి భారీగా ఖర్చు చేస్తున్నారు.. ఇతర ప్రాంతాల నుంచి డబ్బులు, ఇతర బహుమతులు, మద్యం దిగుమతి అవుతున్న సత్యవేడు నియోజకవర్గంలో ఇంతవరకు నిఘాధికారులు ఒక్క రూపాయి కూడా పట్టుకున్న దాఖలాలు లేవు.. పెద్దపెద్ద తనిఖీ కేంద్రాలు పెట్టాం ... పట్టేస్తాం.. అంటూ పత్రికా ప్రకటనలు చేశారు.. ఇంతవరకు పంపకాలపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టకపోగా... ప్రధాన పార్టీలు, ఇతర స్వతంత్ర అభ్యర్థులు లైసెన్సులు పొందినట్లు విచ్చలవిడిగా పంపకాలు చేస్తున్నారని మాట్లాడుతున్నారు బస్టాండ్ దగ్గర , టీ కోట్ల దగ్గర . నిఘాధికారులకు పెద్దపెద్ద వాహనాలు, ఇతర వసతులు అందుబాటులోకి తెచ్చినా కట్టడి చర్యలు మాత్రం అంతంత మాత్రమే అని ప్రజలు వాపోతున్నారు.

## యర్రావారిపాళెంలో వైసీపీ వాష్ అవుట్

### - నెరబైలు పంచాయితీ నుంచి వలసలు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** యర్రవారిపాలెం మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే దాదాపు వాష్ అవుట్ అయింది. గురువారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో నేరబైలు పంచాయతీ, మడితాటివారి పల్లి మాజీ సర్పంచ్ మడితాటి చంద్రా రెడ్డి (కోటి రెడ్డి)తో పాటు పులిబోను పల్లికి చెందిన రమణ వెంకటయ్య సిద్దయ్య, శ్రీను, వెంకటేష్, శేఖర్, శేషయ్య, రమేష్, రవి, పాత తురక పల్లికి చెందిన అహ్మద్ భాష తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ 5 ఏళ్ల వైసీపీ పాలనలో యర్రావారిపాళెం పూర్తిగా వెనుకబడి పోయిందని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. తలకోన బ్యాక్ వాటర్ ను మండలంలోని చెరువులకు అనుసంధానం చేస్తానని, కోల్డ్ స్టోరేజ్ తీసుకువస్తానని పులివర్తి నాని భరోసా ఇచ్చారని తెలిపారు. అలాగే మండలంలోని నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారనే నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. మా పంచాయితీలో రికార్డు మెజారిటీ తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.



# మంత్రి పెద్దిరెడ్డి విమర్శిస్తే ఖబడ్దార్ కిరణ్

### - వైఎస్ఆర్సీపీ ఎస్సీ విభాగం నేతలు హెచ్చరిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అధికారమే లక్ష్యంగా కుయుక్తులు, కుట్రలకు పాల్పడుతూ ప్రజాక్షేత్రత్రంలో ప్రజా సంక్షేమానికి 'భరోసా ఇచ్చే రాజకీయ నీతిలేని కూటమి నేతలు అధికార పార్టీ నేతలపై వ్యక్తి గత దూషణలతో రెచ్చగొడుతున్న తీరు సమాజంలో కరోనా కన్నా ప్రమాదంగా మారుతోందని వైఎస్ఆర్సీపీ ఎస్సీ విభాగం. రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు ధ్వజమెత్తారు. గురువారం ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి నేతల దుర్మార్గపు దూషణలను ఎండగడుతూ మండిపడ్డారు. గతంలో ప్రజలకు చేసిన మేలు ఏమి లేకపోవ డంతో ప్రజా క్షేత్రంలో అధికార పార్టీపై దుర్మార్గపు విమర్శలం చేస్తూ ప్రజల్ని మభ్యపెట్టి అధికారం చేపట్టేందుకు కూటమి నేతలు కుట్రపూరిత తీరుతో వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. గతంలో సీఎంగా నల్లాని కిరణ్ కుమార్రెడ్డి ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి కాంగ్రెస్ కుట్రలతో రాష్ట్రాన్ని విడగొట్టి ప్రజలకు ముఖం చాటేసిన చరిత్ర నల్లాని కిరణ్ కుమార్రెడ్డిదన్నారు. రాజకీయ స్వార్థం కోసం కూటమితో జతకట్టిన నల్లారి పుంగునూరు సభలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై వ్యక్తగత విమర్శలు చేస్తూ కించపరిచేలా వ్యాఖ్యానించడం హేమమైన చర్య అన్నారు. రాజకీయ పరంగా విమర్శలు కాక వ్యక్తి గత కక్ష్యతో విమర్శలు చేయడం నల్లాని వక్రబుద్ధికి నిదర్శనమన్నారు. మీకు దమ్ము ప్రజలకు నీవు చేసిన మేలు ఏమిటో చెప్పి ప్రజా క్షేత్రంలో ప్రజల మన్నలు పొందాలని హితవు పలికారు. సంక్షేమ పథకాలతో జనరంజక పాలన అందిస్తూ ప్రజాధరణ పొందుతున్నముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి అని తెలిపారు. ఇదే తరహాలో జిల్లాలో మచ్చలేని నాయకుడిగా నిరంతరం ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్న ఘనత మంత్రి పెద్దిరెడ్డిదేనన్నారు. అలాంటి మంత్రి పెద్దరెడ్డిపై నిసిగ్గుగా విమర్శలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. వాస్తవాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ వ్యక్తిత విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం ఖబడ్దార్ నల్లాని కిరణ్ కుమార్ రెడ్డిని హెచ్చరించారు. తీరు మారకుంటే బడుగు, బలహీనవర్గాల ఆగ్రహానికి బలికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సీపీ మైనారిటీ మహిళా నేతలు డాక్టర్ మస్తానమ్మ, కసిరెడ్డి లలితమ్మ, వైఎస్ఆక్సాపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, ఆర్.షరీఫ్, నాగేంద్ర, నాగయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ఆదరించండి.. హస్తం గుర్తుకు ఓటెయ్యండి

### - డాక్టర్ బత్తేయ్య నాయుడు



కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో డాక్టర్ బత్తయ్య నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి మున్సిపాలిటీ 19, 20, 21, 22 వార్డులలో ఎపీ.సీ.సి జనరల్ సెక్రటరీ డాక్టర్. ఎస్. బతైయ్య నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మనకు స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చేసిన అభివృద్ధిని వివరిస్తూ మోదీ ప్రభుత్వం చేసిన దారుణాలను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేసిన పదహారు లక్షల కోట్లను వివరిస్తూ రాహుల్ గాంధీ చేస్తున్న న్యాయ పోరాటంలో ప్రజలందరూ కలిసి రావాలని కోరారు. ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకం కింద పేద కుటుంబాల మహిళలకు ఏడాదికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. నిరుపేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల సహాయం చేస్తుందని, ఉపాధి హామీ కూలీలకు 400 వందల రూపాయలు తక్కువ లేకుండా చూడాలని ,ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కృత నిశ్చయంతో ఉందని అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు సంవత్సరానికి 30,000 రూపాయలు, పీజీ విద్యార్థులకు 40,000 ఇవ్వాలని మేనిఫెస్టోలో పొందిపరచడం జరిగింది. అధికారంలోకి వస్తే తప్పనిసరిగా ఈ హామీలన్నీ నెరవేరుస్తామని అక్కడి ప్రజలికి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా, ఆర్థిక అభివృద్ధితో జీవించే పరిస్థితులను ఇండియా కూటమి రాహుల్ గాంధీ నాయకత్వంలో కల్పిస్తారాని, వాక్ స్వాతంత్రం,మీడియాకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చే లా ఇండియా కూటమి పని చేస్తుందని, వీటన్నిటిని ప్రజలు దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రైమ్ మినిస్టర్ చేయాలని కోరారు.

# దొంగ ఓటు వేస్తే శిక్ష తప్పదు : ఎయం రత్నం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

సార్వత్రిక ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయడానికి వస్తే శిక్ష తప్పదని సినీ నిర్మాత, జనసేన పార్టీ ఎన్నికల పరిశీలకులు ఎయం రత్నం హెచ్చరించారు. గురువారం ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తో కలిసి మాట్లాడారు. తాను తీసిన సినిమాలతో సమాజానికి మంచి సందేశాలు ఇచ్చానని, దాని ప్రభావం ప్రజల్లో మార్పు వచ్చింద న్నారు. దొంగ ధ్రువీకరణ పత్రాలతో దొంగ ఓట్లు తయారు చేసుకుని పోలింగ్ రోజున దొంగ ఓట్లు వేయడానికి అధికార పార్టీకి సంబంధించిన వారు ప్రణాళికలు వేసుకున్నా రని, ఎవరైనా పట్టుబడితే శిక్ష తప్పదని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తమ



ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పిఠాపురంలో లక్ష రూపాయలు ఓటుకు ఇవ్వడానికి అధికార పార్టీ నాయ కులు సిద్ధపడ్డారని, డబ్బులు ఇస్తాం ఓటు వేయొద్దు అని కొత్త పంథాను తెరపైకి తీసు కువచ్చారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జన సేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయ కులు ఐఏఎస్, పోలీసు ఉన్నతాధికారులను సైతం తమ అక్రమకాంక్షకు వినియోగించు కొని శిక్షలు అనుభవించేలా చేశారన్నారు. దొంగ ఓట్లు ఉన్నాయని ఇప్పటికే ఎన్నికల సంఘానికి తమ పార్టీ తరఫున ఫిర్యాదు చేశామని చెప్పారు. జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ బాధ్యులు కిరణ్ రాయల్ మాట్లా డుతూ సీఎం జగన్ గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు పూర్తి అయ్యాకే ఓట్లు అడు గుతానని, నగిరి పరిధిలో ఉన్న చేనేతలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందిస్తా నని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీలను ఏ మాత్రంనెరవేర్చారో ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జనసేన పార్టీ పరిశీల కులు కూరగాయల లక్ష్మీపతి, జనసేన అధి కార ప్రతినిధి కీర్తన, ఆకేపాటీ సుభాషిని, రాజారెడ్డి పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక లక్ష్యమే
# కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మండలం లో రాష్ట్ర ఓబిసి మాజీ ఉపాధ్యక్షుడు బుల్లెట్ రవి ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు, ఈ ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని రాబోయే అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మాజీ ఉపాధ్యక్షులు బుల్లెట్ రవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు చందు రాణి, జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రబాబు, కన్నన్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు సుబ్బరాయులు, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు వెదురుకుప్పం జయరాజ్, పాలసముద్రం మండల అధ్యక్షులు పుష్పరాజ్, పెనుమూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.



# హస్తం గుర్తుకు ఓటు వేయండి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బివిఎం శివశంకర్ గుర్తు హస్తం గుర్తు వరుస సంఖ్య3 నెంబర్ పై ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. గెలుపొందిన వెంటనే కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలు 2024 రైతుకు 2లక్షలు రుణమాఫీ, 10 సంవత్సరాలు గ్యారెంటీ ప్రత్యేక హోదా, ఇల్లు లేని వారికి 5 లక్షలు, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, వృద్ధులకు వితంతువులకు 4000 పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం 400,మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రం ద్వారా రెండు పాయింట్ 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ, రైతుకు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో మద్దతు ధర, లక్ష ప్రతి సంవత్సరం మహిళ మహాలక్ష్మి పథకం ద్వారాఅందివ్వబడును.ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళకు ప్రతి నెల 83 33లబ్ధి చేకూరునన్నారు. ఇవే కాకప్రతి ఇంటికి నీటి కుళాయి అందిస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలన్నారు.



# ఆటోనగర్‌లో వైసీపీ ఖాళీ

### వందమంది వైసీపీ నుంచి ఎన్డీఏలో చేరిక : నరసింహ యాదవ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని వైసిపితో విసుకు చెందిన ప్రజలు తమకు వైసిపి వద్దు బాబు అంటూ ఆ పార్టీని స్వచ్ఛందంగా వీటి ఎన్డీఏ కూటమికి మద్దతు తెలుపుతున్నారు. 2వ వార్డు పరిధిలోని ఆటోనగర్ చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీనామా చేసి ఎన్డీఏ కూటమి లో చేరడంతో ఆ పార్టీ పూర్తిగా ఖాళీ అయింది. అవాస్తవాలు మాట్లాడుతున్న వైసీపీకి రానున్న కూటమి అభ్యర్థుల విజయం చేరికలు నిదర్శనమని తెలుగుదేశం తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. గురువారం రేణిగుంట రోడ్డులోని తెలుగుదేశం పార్లమెంటు కార్యాలయంలో ఆటోనగర్‌కు చెందిన సుమారు వందమంది వైసీపీ నుంచి ఎన్డీఏ కూటమిలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మబ్బు దేవనారాయణ రెడ్డి, ఆరణి జగన్‌ల సమక్షంలో చేరికలు జరిగాయి. టిడిపిలో చేరిన వారికి నరసింహయాదవ్ పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. జనసేనలో చేరిన వారికి ఆరణి జగన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్, జగన్నాథం, సాయి మోనిత, గిరషా, ఉషా, వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన రంజిత్ నాయుడు, రమేష్, నరసింహులు, వేణు, శంకర్, బాలాజీలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పన బాక లక్ష్మీ, టిడిపి క్లస్టర్ ఇన్చార్జి కృష్ణయాదవ్, రామాయాదవ్, చల్లా, 2వ వార్డు టిడిపి అధ్యక్షులు పెంచలయ్య, జనసేన ఉపాధ్యక్షులు బాబ్జీ పాల్గొన్నారు.



# జగన్ నినాదం మా అభిమతం

- వరుస నంబర్ - 1.. ఫ్యాన్ గుర్తుకే మా ఓటు
- చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయమే లక్ష్యంగా పనిచేస్తాం
- వైసీపీలో చేరిన తిరుచానూరు టీడీపీ సానుభూతి పరులు వెల్లడి
- అండగా ఉంటాం.. ఆదరించండి..

: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మా అభిమతం "జగన్ నినాదం".. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయమే లక్ష్యంగా పనిచేస్తామని తిరుచానూరు టిడిపి సానుభూతి పరులు స్పష్టం చేశారు. తిరుచానూరు టిడిపి సానుభూతిపరులు 100 మందికి పైగా యువత సర్పంచ్ రామచంద్రా రెడ్డి ఆద్వర్యంలో వైసిపి కండువాలు కప్పుకున్నారు. గురువారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదంతో హోరెత్తించారు. ప్రతి ఒక్క యువతకు పార్టీ కండువా కప్పిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారిని స్వాగతించారు. అంతకుముందు వారు పుష్ప గుచ్ఛం అందజేశారు.. దుశ్శాలువతో సత్కరించారు. బ్యాలెట్‌లో వరుస నంబర్– 1.. ఫ్యాన్ గుర్తుకే మా ఓటు వేయడంతో పాటు అందరికీ చెవిరెడ్డి కుటుంబం సేవ దృక్పథాన్ని తెలియజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయిస్తామని స్పష్టం చేశారు. కరోనా, వరదల సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేసిన సేవను గుర్తు చేసుకున్నారు. ప్రజలు నమ్మి ఓటు వేసి ఎమ్మెల్యేగా చేసిన ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేసిన చెవిరెడ్డి కుటుంబం పట్ల ప్రజలు మద్దతుగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారని వెల్లడించారు.

**యువత భవితకు భరోసా....** తిరుచానూరు నుండి టిడిపి సానుభూతి యువత వైసీపీకి మద్దతు పలుకుతూ పార్టీలో చేరడం శుభపరిణామం అని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. వైసిపి సిద్ధాంతాలు నచ్చి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవగుణాన్ని మెచ్చి, నా పట్ల ఎంతో విశ్వాసంతో పార్టీలోకి విచ్చేసిన ప్రతి ఒక్క యువతకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. అండగా ఉంటామని.. ఆదరించాలని కోరారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలని తెలియజేశారు. మీ అభిమానాన్ని, ఆశీర్వాదాన్ని, స్నేహాన్ని ఎప్పటికీ మరువలేనని చెప్పారు. వైసీపీ కండువాలు కప్పుకున్న వారిలో.. మురళీ, శరత్ కుమార్, రాజేష్, చందు, కళ్యాణ్, సాయి, అఖిల్, తరుణ్, బాలాజీ, నరసింహా, రాజేష్, పవన్, వెంకటేష్, తులసి, ఉదయ్, హేమంత్, నాయక్, గణేష్, జానీ, నాగసాయి,వంశీ, అశోక్, బాలాజీ, యుగంధర్, సతీష్, విష్ణు, వెంకీ, నవీన్, మణి , ప్రేమ్, డిల్లీ, ఉదయ్, కుమార్, వెంకటేష్, భానుప్రకాష్, వాసు, నాగ, సునీల్, మధు, భాస్కర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీధర్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు సునీల్, లోకేష్, హరి, శర్వణ, సూరి, మునికృష్ణ ఉన్నారు.

# నెలవల నీ తాటాకు చప్పుళ్లకు బెదరం

- మా నేత కామిరెడ్డి గురించి మాట్లాడితే ఖబడ్దార్
- ఆయన ఒంటరి కాదు మేమంతా ఉన్నాం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపి ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం బెదిరింపులు, తాటాకు చప్పుళ్ళకు తాము బెదరబోమని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి నన్నం ప్రిస్కిల్లా తెలిపారు. పెళ్ళకూరు పెద్దాయనగా రాష్ట్రంలోనే పేరు తెచ్చుకొని మండలంలో ఎంతోమంది సామాన్యులకు రాజకీయ భవిష్యత్తునిచ్చిన కామిరెడ్డి గురించి అవాకులు చవాకులు పేలితే నాలుక కోస్తామని హెచ్చరించారు. గతంలో వైస్సార్సీపీలో ఉండి తెలుగుదేశం ముసుగులు దరించి కోట్లు రూపాయలు సంపాదించుకున్న నమ్మకద్రోహులు నలుగురు నీ పార్టీలో చేరినంత మాత్రాన వైయస్సార్సీపీకి వచ్చే నష్టమేమీ లేదన్నారు. కామిరెడ్డి జనబలం ఉన్న నేతని, ఆయన ఒక్క పిలుపుతో మండలం నలుమూలల నుంచి వేలాదిగా తరలివిస్తారని అంతస్థాయి ఉన్న నాయకులు ఎవరు లేరనే విషయాన్నీ గుర్తేరగాలన్నారు. ఆయన గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు . సంక్షేమ సారధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోసం తాము తమ నేత కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ప్రాణాలు ఇచ్చేందుకు అయినా సిద్ధమని కామిరెడ్డి గురించి చెడుగా మాట్లాడితే ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అహంకార పూరితంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని మాట్లాడినందుకు మే 13న తమ ఓటుతో ప్రజలే నెలవులకు బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి, నాయకులు దువ్వూరు సతీష్ రెడ్డి, గుండాల సురేష్ రెడ్డి, ఎల్లు మోహన్, పివి రమణా రెడ్డి, ఓడూరు వినోద్ రెడ్డి, సాగి జితేంద్ర, బండి బాలు, కన్నలి బాలాజీ, సూళ్లూరుపేట నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఇలుపూరి నాగరాజు, వైస్సార్సీపీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జగనన్న ప్రభుత్వంతోనే కార్మికులకు అండ

- చక్రవర్తి రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన 250 మంది ఆటో కార్మికులు చేరిక
- అభినయ్ గెలుపుకు కృషి చేస్తాం

: ఆటో కార్మికులు స్పష్టం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

జగనన్న ప్రభుత్వంలోనే ఆటో కార్మికులకు న్యాయం జరుగుతోందని, ఆటో కార్మికులకు అండగా ప్రతి యేటా పదివేల రూపాయలు వారి అకౌంట్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జమ చేస్తున్నారని వైయస్సార్సిపి రాష్ట్ర సీనియర్ నాయకులు డివిఎస్ చక్రవర్తి రెడ్డి తెలిపారు. గురువారం న్యూ బాలాజీ కాలనీలో 250 మంది ఆటో కార్మికులు వైసిపి రాష్ట్ర నేత డివిఎస్ చక్రవర్తి రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కార్మికులకు చక్రవర్తి రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డివిఎస్ చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ గా భూమన అభినయ్ రెడ్డి తిరుపతిని ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. భూమన అభినయ్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.

ఈ ఐదేళ్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలచి పోయారని, ఆ పార్టీకి కార్మికులంతా అండగా ఉండి గెలిపించాల్సిన బాధ్యత మీదేనన్నారు. కావున ఈనెల 13వ తేదీ జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో భూమన అధినాయకుడికి ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్మికులను కోరారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి రావడం ఖాయమని, జగనన్న ముఖ్యమంత్రి అయితేనే రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చక్రవర్తి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న గూడూరు ఎమ్మెల్యేఅభ్యర్థి పాశం సునీల్ కుమార్, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావులను గెలిపించాలని వాకాడు మండలం బిజెపి అధ్యక్షుడు వల్లి ప్రసాద్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పామంజి కృష్ణయ్య, బిజెపినాయకుడు వాకాటి సంపత్ కుమార్ ఓటర్లను కోరారు. గురువారం బీజేపీ గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో వాకాడు మండల పరిధిలోని పూడిరాయిదొరువు, చిన్నతోట, నిమ్మవానితిప్ప, నలగామాల, వైట్ కుప్పం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ13న జరగనున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు వేయవలసిందిగా కోరారు.



## వాలంటీర్ల రాజీనామా



**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట మండల పరిధిలోని కేశవరం పంచాయతీలో 9 మంది వాలంటీర్లు గురువారం తమ విధులకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు అందజేశారు. వాలంటీర్లు తాము కుల, మత, ప్రాంత, వర్గ, పార్టీల కతీతంగా సేవ చేస్తున్న వాలంటీర్ల మీద ప్రతిపక్ష పార్టీలు అసత్య , నిరాధారమైన ఆరోపణలకు నిరసనగా తాము స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## రాళ్ల దాడి పిరికిపందల చర్య



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీసీ నాయకుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిపై బొజ్జల సుధీర్ రెడ్డి రాళ్ల దాడి చేయించాడు. అని వైసిపి నాయకులు తెలిపారు. అదృష్టవశాత్తు ఆరాయి తలకి తగలకుండా వీపుకి తగలడంతో ప్రాణాపాయం తప్పింది. ఇలాంటి పిరికిపంద రాజకీయాలు చేస్తే ఎవరూ భయపడరని ప్రజలు మాపై చూపిస్తున్న ఆదరణ తట్టుకోలేక ఎలాగైనా మమ్మల్ని హతమార్చాలని ఇలాంటి రాళ్లదాడులు చంద్రబాబు నాయుడు ఆదేశాలతో బొజ్జల సుధీర్ రెడ్డి చేయిస్తున్నాడన్నారు. గతంలో ఇదే ఏర్పేడులో ఇసుక మాఫియాతో ఇబ్బంది పడుతున్న రైతులను 17 మందిని లారీల ద్వారా చంపించిన చరిత్ర తెలుగుదేశం దేనిని నేడు మమ్మల్ని కూడా హతమార్చి రాజకీయ ప్రకృతి లేకుండా చేసుకోవాలని బొజ్జల సుధీర్ రెడ్డి ఆరాటపడుతున్నాడు అన్నారు.

## కూటమికి ప్రజాధరణ

**నెలవాయి మురళీకృష్ణ ఆధ్వర్యంలో 200 జనసేన పార్టీలో చేరిక**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రోజురోజుకీ తిరుపతి నియోజకవర్గంలో కూటమికి ప్రజాధరణ మద్దతు తెలుపుతున్నారు. స్వచ్ఛందంగా ప్రజలు జనసేన పార్టీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి గెలుపు కోసం కృషి చేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని జనసేన పార్టీ నాయకులు స్పష్టం చేశారు. గురువారం 49వ వార్డు జనసేన పార్టీ నాయకులు నెలవాయి మురళీకృష్ణ ఆధ్వర్య ంలో 200 మంది యువకులు జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన చక్రి రాయల్, కిషోర్, బబ్లు, మహేష్ ప్రకాష్, మల్లయ్య, పార్థు, జలగం చక్రి యూత్ కు జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. సమంత జనసేనకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వ విజయానికి సహకరిస్తామని తెలిపారు.



## గంగమ్మ హుండీ ఆదాయం రూ.12.24 లక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలోని అమ్మవారి హుండీ లెక్కింపు ద్వారా రూ.12,24,006లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో కె.మమత తెలిపారు. ఈ మేరకు గురువారం అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపటారు. దేవదాయ శాఖ, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, పోలీసు సిబ్బంది పర్యవేక్షణలో హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## మోదీకి ఘన స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దేశ ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం లభించింది. గురువారం కలికిరి సభకు హాజరయ్యేందుకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న నరేంద్ర మోదీ తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఘన స్వాగతం పలికారు. బిజెపి నాయకులు అజయ్ కుమార్ మోడీకి పరిచయం చేశారు. అనంతరం ప్రత్యేక హెలికాప్టర్లో మోదీ కలిగిరి సభకు బయలుదేరి వెళ్లారు.



# అందిరకీ మేలు జరిగింది.. మోహిత్ ను ఆదరించండి

**జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం**

**దామలచెరువులో**

**చెవిరెడ్డి లక్ష్మీకి అపూర్వ ఆదరణ**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** "జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగింది.. కులం, మతం, వర్గం, ప్రాంతం, పార్టీ అన్న తేడా లేకుండా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికి చేరింది. అడగకుండానే అన్నీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయునిగా, జగనన్న స్ఫూర్తితో ప్రజా సేవకై వచ్చిన మోహిత్‌ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించండి.. అందరికీ అందుబాటులో ఉండి ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటాడు." అంటూ చెవిరెడ్డి లక్ష్మీ ఓటర్లకు విన్నవించారు. పాకాల మండలం దామలచెరువు పంచాయతీలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి మోహిత్ రెడ్డిని ఆదరించి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించేందుకు ముందుకు రావాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.978 కోట్లతో రకరకాల అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే చంద్రగిరి ప్రజలకు పండుగలు, పర్వదినాల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యక్తిగతంగా కానుకలు అందజేసి రెట్టింపు ఉత్సాహాన్ని అందించారన్నారు. చేసిన మేలును గుర్తు చేసుకుని మే 13వ తేదీన జరిగే పోలింగ్‌లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పెద్ద ఎత్తున యువత చెవిరెడ్డి లక్ష్మీ వెంట తిరుగుతూ కరపత్రాలను ప్రతి ఇంటికీ అందజేశారు.

**అతిథిగా వచ్చే నాయకుడు కావాలా..?**

చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ కష్టంలో ఓ కుటుంబ పెద్దగా ఆదుకునే చెవిరెడ్డి కుటుంబం కావాలా..? ఎన్నికల సమయంలో అతిథిగా వచ్చే నాయకులు కావాలా..? చంద్రగిరి ప్రజలు ఆలోచించుకుని ఓటు వేయాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేయడం వల్ల కుటుంబం చల్లగా ఉంటుందన్న నిజాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దొంగలే దొంగ..దొంగ అన్నట్టుంది

**తిరుపతిలో టాబు, పవన్ అరుపులు : బొమ్మగుంట రవి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వెన్నుపోటు రాజకీయాల్లో నేర్పిరి చంద్రబాబు, స్వలాభాపేక్ష కోసం రాజకీయం నడిపే పవన్ కల్యాణ్ తిరుపతిలో దొంగలు పడ్డారు అంటూ ఎమ్మెల్యే భూమనపై నిందారోపణలకు దిగడం చూస్తే దొంగలే... దొంగ... దొంగ అన్నట్టుందని వైఎస్ ఆర్ వీరాభిమాని బొమ్మగుంట రవి ఎద్దేవా చేశారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 14 ఏళ్లు సీఎంగా ప్రజా సంక్షేమాన్ని విస్మరించి చిమ్మక్కులతో, అభివృద్ధిని గ్రాఫిక్స్‌లో చూపి దండుకొని దోచుకున్న చరిత్ర చంద్రబాబుదన్నారు. అవినీతి అంతం అంటూ జనసేన పార్టీ పెట్టి ప్రజల మన్ననలు పొందే దమ్ములేక ప్యాకేజీ కోసం బాబు సంకనెక్కిన చరిత్ర పవన్ కల్యాణ్‌కి దక్కిందన్నారు. తిరుపతిలో పుట్టా, ఇక్కడే చదవా, ఇక్కడ నుంచే రాజకీయం చేపట్టానని ప్రగల్భాలు పలికిన చంద్రబాబు తిరుపతికి ఏమి చేశారో చెప్పకపోవడం మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. తమ తప్పులను ఇతరులపై రుద్ది ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. నీవు చదివి నప్పుడు తిరుపతిలో నాలుగు రోడ్లు ఉండేవి నేడు తిరుపతిలో వెలిసిన సువిశాల రోడ్లు కనిపించలేదా బాబు అని అన్నారు. అలిరిపి బాంబు దాడిలో భగవంతుడు పునర్జన్మ ఇచ్చి ప్రజా సేవకోసం బతికించారని చెప్పడం విడ్డూరమన్నారు. పవిత్రమైన స్వామి కొండపై అపవిత్రలతో మలినం కాకూడదని స్వామి బతికించారన్న విషయాన్ని బాబు గుర్తించాలన్నారు. గతంలో మోదీతో జతకటిన మీరు ఇదే తిరుపతి బహిరంగ సభలో మోదీ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా పదేళ్లు కాదు 15 ఏళ్లు ఇస్తానన్న హామీ ఇచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆ హామీ నెరవేర్చని అదే మోదీతో జతకట్టి మరో మారు. కుట్రపూరిత మాటలతో దగా చేసే ప్రయత్నం బాబు, పవన్లు చేపట్టడం సిగ్గుచేటన్నారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజా మద్దతు కోరుతున్న సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి అని తెలిపారు. గత రెండేళ్లలో ప్రజల అభ్యున్నతికి కాంక్షిస్తూ శరవేంగా అభివృద్ధిని చేసి చూపి ప్రజా మద్దతు కోరుతున్న చరిత్ర భూమన కుటుంబదేనన్నారు. తిరుపతి ప్రజలు విజ్ఞులని మీలాంటి మోసపూరిత దగా కోరు రాజకీయ నేతల మాటలు నమ్మే పరిస్థితి లేదన్నారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని కాంక్షించే భూమన అభినయరెడ్డికి ప్రజలు అండగా నిలిచి విజయంలో భాగస్వాములవుతారని, రాష్ట్రంలో పచ్చి అబద్దాలతో, రెచ్చగొట్టే ధోరణితో పొలిటికల్ పొల్యూషన్ రేకెత్తిస్తున్న కూటమికి తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ సమావేశంలో చెంగల్రాయులు, వంశీ, సుబ్రమణ్యం, లోక, క్రిష్ణమూర్తి, కుమారి పాల్గొన్నారు.

